www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

ఆదివాసీ యువకుడు కృష్ణను అక్కున చేర్చుకున్న వైరా ఎస్సై పుష్పాలరామారావు



7 లో..

గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



8 లో..

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 243, శనివారం 3-10-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

రాష్ట్రవ్యాప్తంగా

సెంట్రల్ కిచెన్ల ఏర్పాటు

విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మక బ్రేక్‌ఫాస్ట్ పథకం

డిసెంబర్ 9 నుంచి ప్రభుత్వ స్కూళ్లలో అమలు

సరికొత్త కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం

కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంస్థల సాయం

నిత్యం 25 లక్షల మందికి పౌష్టికాహార టిఫిన్

పలు సంస్థలతో సీఎం సమక్షంలో ఒప్పందం





హైదరాబాద్, అక్టోబర్ 2:

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని విస్తరించనుంది. డిసెంబర్ 9వ తేదీన అన్ని జిల్లాల్లో సెంట్రల్ కిచెన్స్ సేవలను ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ 25 లక్షల మందికి పైగా విద్యార్థులకు ఉదయం వేళ బలవర్ధకమైన, పరిశుభ్రమైన అల్పాహారం లభిస్తుంది. నవంబర్ 30 నాటికి వంటశాలల నిర్మాణ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఆహార నాణ్యత, పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఈ కిచెన్లను హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానిస్తారు. పిల్లలకు అందించే ఆహారంలో ఉండే క్యాలరీల స్థాయిని ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా రోజువారీగా ట్రాక్ చేస్తారు. స్థానిక ఆహారపు అలవాట్లను గౌరవిస్తూనే సంపూర్ణ పోషకాలతో కూడిన మెనూను ఖరారు చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే బృహత్తర ప్రాజెక్టు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు అధికారిక ఒప్పందం కుదుర్చుకున్నాయి. నాగర్‌కర్నూల్ సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణం కోసం జున్నా సోలార్ సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును అందించారు. వికారాబాద్



ఎన్నికల సంఘం

కీలక నిర్ణయం

సర్‌లో తొలగించిన అర్హులకు ఓటు

స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 2 :

ఎస్ఐఆర్‌పై వివాదం వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితా సవరణ పూర్తైన ప్రాంతాలలో తొలగించిన, విస్మరించిన అర్హులైన కొత్త ఓటర్లను తక్షణమే ఓటరు జాబితాలో చేర్చేందుకు ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులను ఆదేశించింది. దీంతో తాజాగా సర్ ప్రక్రియలో తొలగించిన ఓట్లు మళ్లీ ఓటర్ల జాబితాలో చేరనున్నాయి. అలాగే కొత్తగా 18 ఏళ్లు నిండినవారు తొలిసారి ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం లభించనుంది. ఎస్ఐఆర్ ప్రక్రియపై దేశవ్యాప్త ఆందోళనలు, నిరసనల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం దిగొచ్చింది. చట్ట విరుద్ధంగా ఓట్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదులో అవకతవకలు జరిగాయంటూ సర్ ప్రక్రియను యువత, ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకించడంతో ఈసీ గతంలో తీసుకున్న నిర్ణయాలను ఒక్కొక్కటిగా వెనక్కి తీసుకుంటోంది. ఇటీవల ఫారం-6 రూల్స్‌లో మార్పులు చేసింది.

ఇదొక నిరంతర ప్రక్రియ : కేంద్ర ఎన్నికల సంఘం

ఓటర్ల నమోదు అనేది ఒక నిరంతర ప్రక్రియ అని కేంద్ర ఎన్నికల సంఘం అభిప్రాయపడింది. ఎస్ఐఆర్ సమయంలో ఓటు నమోదు చేయలేదనే కారణంతో ఏ ఒక్క అర్హత గల పౌరుడి ఓటు హక్కును కూడా హరించకూడదని పేర్కొంది.



స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం చేస్తున్న
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య లు

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో

ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీల జయంతి వేడుకలు

రైతాంగానికి కొత్త టెక్నాలజీ లను అందించాలి: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

బుద్వేల్, అక్టోబరు 2:

రైతాంగానికి చేదోడు వాదోడు గా ఉంటు వారికి నూతన టెక్నాలజీలను అందించి అధిక దిగుబడులు సాదించి స్థిర ఆదాయం పొందేలా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, ఉన్నతాధికారులు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో శుక్రవారం జరిగిన జాతిపిత మహాత్మాగాంధీ 157వ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి వేడుకలలో ఆయన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్, స్వాతంత్ర్య సమర యోధులు ఉన్నం వెంకయ్య, జి నర్సయ్య, వెంకటేశ్వర్ రావు, గాంధేయన్ స్కాలర్, హై కోర్టు న్యాయవాది ఏ రఘు కుమార్, వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య లతో కలసి పాల్గొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యను మంత్రి అభినందించారు. ఈలాంటి మహనీయులు త్యాగాలను, పద్దతులను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చడానికి మహాత్మాగాంధీ అహింసా పోరాటం, త్యాగాలే కారణమన్నారు. ఆనాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ చేతుల మీదుగా ఏర్పాటు అయిన ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం నేడు దేశంలోనే వ్యవసాయ రంగానికి తలమానికంగా నిలిచిందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అభినందించారు. రైతాంగానికి మేలు చేసి నవ భారతానికి నాంది పలుకాలని శాస్త్రవేత్తలకు, విద్యార్థులకు సూచించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడచుకోవాలన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్శిటీ వైస్ చాన్సలర్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ, నేటి యువత లో స్వాతంత్ర్య పోరాట చరిత్ర పై అవగాహన కల్పించడం కోసమే మహాత్మాగాంధీ జయం తి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిని సన్మానించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోషించని పిల్లల్ని ఇంటి నుంచి

పంపించేయొచ్చు

వృద్ధులు జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించాలి: ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ, అక్టోబరు 2: పోషించకున్నా, అవమానించినా తమ ఇంటి నుంచి పిల్లల్ని, వారసులని పంపించేసే అధికారం వృద్ధులకు ఉందని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. అయితే వారిని ఇంటి నుంచి ఖాళీ చేయించేలా ఆదేశించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించాల్సి ఉంటుందని తెలిపింది. తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం-2007లోని సెక్షన్లు 22, 32 ప్రకారం ఈ నిర్ణయం సబబేనని తెలిపింది. పూనం అనే మహిళ అత్తింటివారిపై గృహ హింస చట్టం కింద కేసు నమోదు చేసింది. ఆ చట్టం ప్రకారమే తన నివాసం కోసం అత్త ఇంటిలో కొంత



చోటును కేటాయించాలని కోరింది. మరోవైపు సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం బాగోగులు చూడని పూనంను తన ఇంటి నుంచి పంపించేయాలని ఆ అత్త ఢిల్లీ డివిజనల్ కమిషనర్‌కు దరఖాస్తు చేశారు. అన్నింటినీ పరిశీలించి ఇల్లు ఖాళీ చేయాలంటూ కోడలు పూనంను డివిజనల్ కమిషనర్ ఆదేశించారు. దీన్ని సవాలు చేస్తూ పూనం హైకోర్టుకు వెళ్లారు.

కలం చేతిలో ఉంది.. కష్టాలు గుండెల్లో!

జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం కళ్లు తెరవాలి

అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇన్సూరెన్స్.. పరిష్కారం ఎప్పటికి?

గాంధీజీ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లిలో వర్కింగ్ జర్నలిస్టుల డిమాండ్స్ డే

శేరిలింగంపల్లి : అక్టోబర్ 2:

సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల జీవితాల్లోని సమస్యలను మాత్రం ఎవరు వెలుగులోకి తీసుకువస్తారు? ప్రజల హక్కుల కోసం ప్రశ్నించే కలం.. తన హక్కుల కోసం మాత్రం ప్రభుత్వ తలుపు తట్టాల్సిన పరిస్థితి ఎందుకు? విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు మరింత చొరవ చూపాల్సిన అవసరం ఉందనే డిమాండ్ బలంగా వినిపించింది. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'వర్కింగ్ జర్నలిస్టుల డిమాండ్స్ డే' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ పీజేఆర్ స్టేడియంలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా యూనిట్, శేరిలింగంపల్లి ప్రెస్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీజేఆర్ స్టేడియంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి జర్నలిస్టు సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడిన సంఘం నాయకులు ప్రభుత్వానికి పలు డిమాండ్లను వినిపించారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండీ సలీమ్ పాషా, జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, బస్ పాసులు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్, ఇళ్ల స్థలాలు వంటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు, విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు.



డిమాండ్స్ డే సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తున్న జర్నలిస్టు సంఘ నాయకులు తో పాటు జర్నలిస్టులు..

రక్షణ చట్టం.. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు గతంలో ఉన్న హక్కులను పునరుద్ధరించడంతో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాష్ట్రపతికి లేఖ సమర్పించనున్నట్లు వివరించారు. జర్నలిస్టులపై దాడులు జరిగినప్పుడు వేగంగా స్పందించేలా దాడుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో



సభా వేదికపై మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సలీం పాషా తో పాటు ఇతర నాయకులు

ఉన్న జర్నలిస్టుల సంక్షేమ సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల గొంతుకకు.. ప్రభుత్వ అండ అవసరం

ప్రజా సమస్యలను నిరంతరం ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టులు తమ సమస్యల పరిష్కారం కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడటం ఆందోళనకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిజాన్ని ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా గుర్తిస్తున్న ప్రభుత్వాలు ఆ స్తంభాన్ని బలోపేతం చేసే దిశగా జర్నలిస్టుల సంక్షేమానికి స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆనంతుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మాధవ్ రెడ్డి, ఏ. భీమన్న, భాస్కర్, పాండు యాదవ్, సంయుక్త కార్యదర్శులు సత్యనారాయణ, సూర్యనారాయణ, ఆంజనేయులు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దర్వల్లి రవీందర్, నరసింహారావు, ఎండీ షకీల్ తోపాటు ఈసీ సభ్యులు, వివిధ నియోజకవర్గాల యూనియన్ నాయకులు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, రాజేంద్ర నగర్, ఎల్‌బీనగర్ తదితర ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్ర:

స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కరీంనగర్ లో స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ఆపదలో ఉన్న వారికి రక్తం అందించి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించారు.ఈ సందర్భంగా రక్తదానం చేసిన రక్తదాతలకు, కార్యక్రమంలో పాల్గొని సహకరించిన సభ్యులకు లయన్స్ క్లబ్ కృతజ్ఞతలు తెలియజేసింది. సమాజ సేవలో భాగంగా ఇటువంటి మానవతా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని క్లబ్ ప్రతినిధులు తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు చురుకుగా పాల్గొని తమ సహకారాన్ని అందించారు. చిదుర సురేష్, పెద్ది విద్యాసాగర్, కోల అన్నారెడ్డి, సైనేని నరేందర్, అలగండుల మునిందర్, ఐత సురజ్, బట్టు వినోద్, మెతుకు చైతన్య, ముక్క శరత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి జిల్లాలో పోలీస్ అధికార పరిధి పునర్వ్యవస్థీకరణ

కొత్తగా జిన్నారం సబ్-డివిజన్, గుమ్మడిదల సర్కిల్, ఇస్నాపూర్ పీఎస్ ఏర్పాటు

గడ్డపోతారం పోలీస్ స్టేషన్ రద్దు.. పటాన్‌చెరు ట్రాఫిక్ పీఎస్ పేరు మార్పు

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర హోం శాఖ

పటాన్ చెరు, అక్టోబర్ 2:

సంగారెడ్డి జిల్లా పరిధిలో పోలీస్ అధికార పరిధిని పునర్వ్యవస్థీకరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పరిపాలనా సౌలభ్యం, శాంతిభద్రతల సమర్థవంతమైన పర్యవేక్షణ, ప్రజలకు సత్వర పోలీస్ సేవలను అందించే లక్ష్యంతో పలు కొత్త విభాగాలు, సర్కిళ్లు, పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తూ హోం శాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్ ఉత్తర్వులు (జీవో నెంబర్.88) జారీ చేశారు.

జీహెచ్ఎంసీ పునర్నిర్మాణం నేపథ్యంలో జోన్లు, డివిజన్ల పరిధి మారడంతో ఇప్పటికే ఉన్న పోలీస్ కమిషనరేట్లు, జిల్లాల అధికార పరిధి బాధ్యతలు భారీగా పెరిగాయి. ఈ క్రమంలో త్వరితగతిన స్పందించి, సమయాభావం తగ్గించడం, శాంతిభద్రతల పర్యవేక్షణను మరింత పటిష్టం చేసేందుకు సంగారెడ్డి జిల్లా పరిధిలో మార్పులు చేయాలని రాష్ట్ర డీజీపీ ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన ప్రభుత్వం తక్షణమే అమల్లోకి వచ్చేలా అధికారిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అందులో భాగంగా పలు కొత్త పోలీస్ స్టేషన్లు, డివిజన్, సర్కిల్ పరిధులలో మార్పులు చేర్పులు చేసారు.

కొత్తగా జిన్నారం సబ్-డివిజన్ ఏర్పాటు: పటాన్‌చెరు సబ్-డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలను వేరు చేస్తూ కొత్తగా జిన్నారం లా అండ్ ఆర్డర్ సబ్-డివిజన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీని పరిధిలోకి ఇస్నాపూర్ పీఎస్, బీడీఎల్ భానూరు పీఎస్, జిన్నారం పీఎస్, గుమ్మడిదల సర్కిల్ (గుమ్మడిదల, హత్నూర పీఎస్‌లు), మరియు ఇస్నాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రానున్నాయి.

నూతనంగా ఇస్నాపూర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు: పటాన్‌చెరు మండల పరిధిలోని చిట్కుల్, చిన్నకంజర్ల, ముల్‌గోలి, ఇంద్రేశం, ఇస్నాపూర్, ఐనోల్, లక్డారం, పెద్దకంజర్ల, రుద్రారం, రామేశ్వరం బండ, బచ్చుగూడెం తదితర 11 గ్రామాలను కలిపి కొత్తగా ఇస్నాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ పరిధిగా నోటిఫై చేశారు.

గుమ్మడిదల సర్కిల్ ఏర్పాటు: పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగా కొత్తగా గుమ్మడిదల సర్కిల్ ను ఏర్పాటు చేశారు. దీని కిందకు గుమ్మడిదల, హత్నూర పోలీస్ స్టేషన్లు రానున్నాయి.

గడ్డపోతారం పీఎస్ రద్దు -- జిన్నారం పోలీస్ స్టేషన్ లో విలీనం: ఇప్పటివరకు ఉన్న గడ్డపోతారం పోలీస్ స్టేషన్‌ను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో గడ్డపోతారం పరిధిలో ఉన్న ఖాజీపల్లి, గూడెం, గొల్లగూడెం, గడ్డపోతారం, చెట్లపోతారం, అల్లీనగర్, కిష్టాయిపల్లి, దాచారం, మాధారం, దువ్వకుంట, మంత్రికుంట గ్రామాలన్నింటినీ ఇకపై జిన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోకి రానున్నాయి.

పటాన్‌చెరు ట్రాఫిక్ పీఎస్ పేరు మార్పు: గతంలో సైబరాబాద్ కమిషనరేట్ నోటిఫికేషన్‌లో ఉన్న పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పేరును మార్చి, ఇకపై ఇస్నాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ గా నామకరణం చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మార్పులతో సంగారెడ్డి జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలు, జాతీయ రహదారి పరిసర గ్రామాల ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువవుతాయని అధికార వర్గాలు తెలిపాయి.

రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ కిచెన్ల ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి...

వంటశాల కోసం చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల విరాళం చెక్కును సీఎం చేతుల మీదుగా ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామీజీకి అందజేశారు. ఈ పథకం ద్వారా విద్యార్థుల శారీరక ఎదుగుదల, చదువులో ప్రగతిని నిరంతరం పరిశీలించడానికి డిజిటల్ హెల్త్ రికార్డులను నిర్వహిస్తారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపాన్ని అరికట్టి పాఠశాలల్లో హాజరు శాతాన్ని గణనీయంగా పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పరిశుభ్రమైన వాతావరణంలో వేడివేడిగా సిద్ధమయ్యే అల్పాహారాన్ని ప్రత్యేక వాహనాల్లో నేరుగా బడులకు తరలిస్తారు. ఈ మహత్తర కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థలు కూడా పెద్దపీట వేస్తున్నాయి. హరేకృష్ణ మూవ్‌మెంట్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో వంటశాలల నిర్మాణం వేగంగా సాగుతోంది. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ సెంట్రల్ కిచెన్ కోసం రూ. 5.17 కోట్లు, వికారాబాద్ యూనిట్ కోసం రూ. 4 కోట్లు విరాళంగా అందించేందుకు ఆ సంస్థ ముందుకొచ్చింది.



వామన్‌పల్లిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

జోగులాంబ గద్వాల జిల్లా , అక్టోబర్ 02:

ధరూర్ మండలం వామన్ పల్లిగ్రామంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పర్ణిక కృపాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ సభను నిర్వహించారు.ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల పొలాల వద్ద కాంపౌండ్ గుంతలు, ఇళ్ల వద్ద ఇంకుడు గుంతల నిర్మించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అలాగే గ్రామంలో తాగునీరు, అండర్‌డ్రైనేజీ, వీధిలైట్లు తదితర సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పర్ణిక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను అలవర్చుకుని స్వచ్ఛ భారత్ సాధనలో భాగస్వాములు కావాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ శిరీష రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.



జూనియర్ బాలికల కబడ్డీ జిల్లా జట్టుకు 14 మంది ఎంపిక

జోగులాంబ గద్వాల జిల్లా :

జోగులాంబ గద్వాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గద్వాల ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జూనియర్ బాలికల కబడ్డీ జిల్లా స్థాయి సెలక్షన్స్‌కు విశేష స్పందన లభించింది. అసోసియేషన్ అధ్యక్షురాలు డికె. స్నిగ్ధ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికల్లో జిల్లా నలుమూలల నుంచి సుమారు 70 మంది క్రీడాకారిణులు పాల్గొనగా, వారి ప్రతిభ ఆధారంగా 14 మందిని జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సెలక్షన్స్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకటరాములు మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించేందుకు పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధన ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారిణులు రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జోగులాంబ గద్వాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపికలకు హాజరైన క్రీడాకారిణులకు డికె. స్నిగ్ధ రెడ్డి ఆధ్వర్యంలో భోజనం మరియు ఇతర వసతులు కల్పించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని నిర్వాహకులు తెలిపారు.

అశ్వారావుపేటలో రాష్ట్రస్థాయి పోటీలు:

ఎంపికైన 14 మంది క్రీడాకారిణులు అక్టోబర్ 10 నుండి 12వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల కబడ్డీ టోర్నమెంట్‌లో జోగులాంబ గద్వాల జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఇండోర్ స్టేడియం ఇన్‌చార్జ్ బషీర్, కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నర్సింహ, ట్రెజరర్ చందు, హేమవతి, పీడీలు కె. స్రవంతి, అరుణతార, రాధ, శివాని, దీప్తి, పీఈటీలు, ఈసీ మెంబర్ వెంకటన్న, సీఎం జిమ్ పాషా, సీనియర్ క్రీడాకారులు రాము, కేఆర్, మహేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జోగులాంబ గద్వాల జిల్లా :



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక ట్రాక్టర్ ను శుక్రవారం కేటిదొడ్డి పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.శ్రీనివాసులు తెలిపారు. రాయచూర్ జిల్లా గాజులపాడు నుంచి కేటిదొడ్డి మండల కేంద్రానికి ఇసుక తరలిస్తున్న క్రమంలో అనుమతులు లేకపోవడంతో ఇసుక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని, యజమాని జయన్న పై కేసు నమోదు చేశారు.



జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యాయులకు ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి పురస్కారాలు

జోగులాంబ , అక్టోబర్ 02:

మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వేడుకల్లో జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు విశేష ప్రతిభ కనబరిచారు. విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న జిల్లాకు చెందిన 9 మంది ఉపాధ్యాయ జంటలకు సంస్థ నిర్వాహకులు “గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ దంపతుల పురస్కారం” ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.భావి తరాలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలోనూ, విద్యా విలువల వ్యాప్తిలోనూ వీరు కనబరుస్తున్న అంకితభావాన్ని ఈ సందర్భంగా నిర్వాహకులు కొనియాడారు.

పురస్కార గ్రహీతల వివరాలు:

వరిమళ్ళ నల్లా రెడ్డి -- దంపతులు జి. వెంకటేష్ -- దంపతులు టి. యువతి -- దంపతులు మహేందర్ అనిమోని -- దంపతులు బి. కె. వెంకటేష్ -- దంపతులు నూర్జాహన్ -- దంపతులు పి. మురళీధర్ రెడ్డి -- దంపతులు వి. నాగరాజు -- దంపతులు బి. శివ కుమార్ -- దంపతులు

రాష్ట్రస్థాయిలో ఈ అవార్డులను కైవసం చేసుకుని జోగులాంబ గద్వాల జిల్లా ఖ్యాతిని చాటిన ఉపాధ్యాయులను పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, చీఖీ జిల్లా అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ, చీఖీ ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్, సంస్థ జిల్లా అధ్యక్షులు రాజు సాగర్, మోటివేషనల్ స్పీకర్ ఈశ్వర్, స్రా నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు



దోపిడీకి నిలయంగా మారిన స్వామి సన్నిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా :

దేవాలయాల వద్ద టెండర్ నిర్వహించి దుకాణాలు ఏర్పాటు చేస్తుండగా జిల్లాలో అధిక ధరలకు అమ్ముతూ భక్తులను దోచుకుంటున్నారు. బయట మార్కెట్లో వ్యాపారులు కొబ్బరికాయ 20 రూపాయలు అమ్మితే దేవాలయాల వద్ద ఉన్న కేంద్రాల్లో 25 నుంచి 30 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. ఇలా ఏ వస్తువు తీసుకున్న బయట మార్కెట్ కంటే ఐదు నుంచి పది శాతం అధిక ధరలు ఇక్కడ ఇస్తున్నాయి. శ్రావణం, కార్తీక, మాసంలో భక్తుల రద్దీ ఉన్నప్పుడు ఇంకా ఎక్కువ ధరలో విక్రయిస్తున్నారని విమర్శలు ఉన్నాయి, ఆలయ అధికారులు సైతం టెండర్ దారులపై పర్యవేక్షణ లేకుండా పోతుంది.

లోపాయికారీ ఒప్పందం... ఆలయాల్లో నిత్య పూజలు పూజ సామాగ్రి దేవాదాయ శాఖ ని భరించాలి.టెండర్ దారులు నుండి ముక్కు పిండి పూజా సామాగ్రి నీ దీప దూప నైవేద్యం కోసం వినియోగించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో టెండర్ దారులు విచ్చలవిడి ధరలతో పూజా సామాగ్రి భక్తులకు విక్రయిస్తున్నారని సమాచారం.

వివాదాస్పదం.. నగరంలో పాత శివాలయం వద్ద పోటాపోటీగా పూజ సామాగ్రి విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయగా ట్రాఫిక్ సమస్యలు ఎదురుఅవుతున్నాయి రోడ్లపైన అధికారిక టెండర్ దుకాణాలు పెట్టారని ఫిర్యాదు చేయగా అధికారులు విచారణ చేశారు. టెండర్ దారు గడువు వచ్చే జూలై వరకు ఉండడంతో సమస్య కొంత జటిలమైంది.

లిగత ఏడాది అయ్యప్ప దేవాలయంలో టెండర్ దాటి పోటీగా ఒక దుకాణం ఉండవద్దని షరతులతో వేలం పాడారు. తీరా టెండర్ దారి ఎదురుగా ఒక ప్రైవేటు వ్యక్తి పూజా కేంద్ర ఏర్పాటు చేయడం వివాదాస్పదనంగా మారింది. దీంతో మొత్తం డబ్బులు చెల్లించలేనని టెండర్ దారు చేతులెత్తేశారు. ఇటీవల కొత్తగా టెండర్ నిర్వహించి ఇచ్చారు. భక్తి భవనతో దేవాలయం కు వెళ్తే అధిక ధరలతో భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నాఆరోపణలు ఉన్నాయి.



జిల్లా జైలుకు చెస్ట్ ఫ్రీజర్‌ను విరాళంగా అందించిన లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్

ఉమ్మడి కరీంనగర్ , అక్టోబర్ 2 :

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా జైలుకు 500 లీటర్ల చెస్ట్ ఫ్రీజర్‌ను విరాళంగా అందజేశారు. జైలు పరిధిలో ఆహార పదార్థాలను సురక్షితంగా, పరిశుభ్రంగా నిల్వ చేసేందుకు, అలాగే ఖైదీల సంక్షేమానికి ఉపయోగపడే విధంగా ఈ చెస్ట్ ఫ్రీజర్‌ను అందించారు.శుక్రవారం ఉదయం 10:00 గంటలకు కరీంనగర్ జిల్లా జైలు ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, కమిషనర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి ఎమ్ హెచ్ ఓ హాజరై లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.క్లబ్ అధ్యక్షుడు మయాదం శివకాంత్ పటేల్ మాట్లాడుతూ, సమాజంలోని అవసరాలను గుర్తించి ప్రజలకు, వివిధ ప్రభుత్వ సంస్థలకు ఉపయోగపడే విధంగా మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.. ఈ సేవా కార్యక్రమం ద్వారా సేవ, మానవతా దృక్పథం మరియు సమాజ సంక్షేమం పట్ల లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్‌కు ఉన్న నిబద్ధత మరోసారి చాటిచెప్పబడింది. ఈ కార్యక్రమంలో చిదుర సురేష్, పెద్ది విద్యాసాగర్, మేతుకు చైతన్య, బట్టు వినోద్, సింగమరాజు, రేగూరి రవీందర్, నాగమళ్ల వేణు మాధవ్, మేతుకు వంశీకృష్ణ, అలగండుల మునీందర్, ఐతా సూరజ్, కాదర్ల ప్రభాకర్, గారెపల్లి వేణుకుమార్ తదితర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు తమ సహకారాన్ని అందించారు.

ప్రభుత్వం సన్న బియ్యం ధరలను నియంత్రించాలి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా , అక్టోబర్ 2 :



సన్నబియ్యం ధరలు మార్కెట్లో దడ పుట్టిస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో వానాకాలం సీజన్‌లో సన్నరకం ధాన్యం సాగు తగ్గడం, భవిష్యత్తులో ధాన్యం కొరత ఏర్పడనుందనే అంచనాలతో వ్యాపారులు ముందుగానే సన్న ధాన్యం నిల్వ చేసి పెడుతుండడంతో మార్కెట్లో ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఆర్ఎన్ఆర్‌వంటి సన్నరకం బియ్యం హోల్‌సెల్‌ధర కిలోకు 74 నుంచి 85 రూపాయల వరకు పలుకుతోంది. ప్రస్తుతం ధాన్యం నిల్వలపై ని యంత్రణ లోపం, మిల్లర్ల సమస్యల కార ణంతో పెరుగుతున్న బియ్యం ధర కొద్ది రోజుల్లోనే పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఈసారి వానా కాలంలో ప్రభుత్వం సన్నరకాలే సాగు చేయాలని, అది కూడా ఏడు రకాలకే రాయితీ ఇస్తామని చెప్పినా రైతులు మాత్రం సన్న ధాన్యం సాగుకు అంతంత మాత్రం గానే ముందుకు వచ్చారు. కొద్దిగా సాగైన స న్నాలకు సైతం ఈ సారి కొత్త రకం చీడ పీడలు ఆశించి పంట దెబ్బతింటోంది. మరో 20 శాతం పొ లాలు నీటి ఎద్దడి, విద్యుత్తు కోతల కారణంగా దె బ్బతింటున్నాయి. ఈ కారణాలన్నీ పంట దిగు బడిపై ప్రభావం చూపుతున్నాయి. రాష్ట్రప్రభుత్వం పేదలకు రేషన్‌దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ ప్రా రంభించాక బహిరంగ మార్కెట్లో సన్నబియ్యం ధరలు తగ్గుముఖం పట్టాయి. నూకలు ఎక్కువగా వస్తుండడంతో దిగువ, మధ్య తరగతి ప్రజలు రేషన్‌బియ్యం తినడం తగ్గించారు. ఈ బి య్యాన్ని దళారులకు విక్రయించి దుకాణాల్లో ఫైన్‌క్వాలీటీ బియ్యం కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు. బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలకు డిమాండ్‌పెరగడంతో రేషన్‌కార్డు దారుల నుంచే వ్యాపారులు 22 నుంచి 25 రూపాయల ధరకు సేకరిస్తున్నారు. వాటిని దళారులకు 30 రూపాయ లకు విక్రయిస్తున్నారు. వారు బియ్యాన్ని పాలిష్‌పట్టి, తిరిగి బహిరంగ మార్కెట్లో ఏదో ఒక బ్రాండ్‌పేరుతో కిలో 50 రూపాయలకు విక్రయిస్తున్నారు. మార్కెట్లో ఫైన్‌క్వాలిటీ రైస్‌ధరలు పెరగడంతో రేషన్‌బియ్యానికి డిమాండ్‌వచ్చింది.

బియ్యం ధరలను అదుపు చేయాలి.. కాసబోయిన కిరణ్, కాట్రపల్లి

బియ్యం ధరలను చూస్తుంటే భయం వేస్తోంది. రోజు రోజుకి బియ్యం ధరలు పెరుగుతూ పోతే సామన్య ప్రజలకు ఆర్థిక భారం పెరుగుతుంది. ఇంటి బడ్జెట్‌ను రూపొం దించుకొని మధ్య తరగతి ప్రజలు పెరుగుతున్న బియ్యం ధరలతో అవస్థలు పడుతున్నారు.

రేషన్‌బియ్యంలో నూక ఎక్కువగా వస్తోంది... బోయిని సమ్మక్క, కనుకులగిద్దె

రేషన్‌బియ్యంలో నూక ఎక్కువగా వస్తోంది. రేషన్‌బియ్యాన్నే వండుకుం టున్నా. బియ్యంలో నూక రాకుండా ప్రభుత్వం జర దృష్టి పెట్టాలి. బయట బియ్యం ధరలు భగ్గుమంటున్నాయి.

ధరల నియంత్రణపై దృష్టి పెట్టాలి... బింగి కరుణాకర్, రంగాపూర్.రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాల సాగుపై నిబంధనలు పెట్టడంతో సన్న బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వ్యాపా రులు బియ్యం ధరలను పెంచే స్తున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం ధరలను నియంత్రించాలి.

కాలు కోల్పోయిన బాధితునికి డీసీసీ బి డైరెక్టర్ భరోసా రూ.5 వేల ఆర్థిక సాయం

– జిల్లా డిసిసిబి డైరెక్టర్ మండల మాజీ జడ్పిటిసి సభ్యుడు మేకల మల్లిబాబు యాదవ్



కామేపల్లి,అక్టోబర్ 2 (భద్రాద్రిన్యూస్): అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి డీసీసీ బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ రూ.5,000 ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు సగటు మనిషి అనారోగ్యంతో బాధపడుతున్న అని తమరి దృష్టికి వస్తే తన వంతు ఏదో ఒక సాయం చేయాలని గుణంతో ముందుకు వచ్చి ఉదారతను చాటుకున్నారు. కామేపల్లి మండల కేంద్రానికి చెందిన శిరిడి సాయిబాబా ఆలయ పూజారి జనార్దన్ అనారోగ్య కారణాలతో కాలు కోల్పోయి ఇంటికే పరిమితం కాగా, విషయం తెలుసుకున్న మల్లిబాబు యాదవ్ శుక్రవారం ఆయనను పరామర్శించి నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పత్తే మహమ్మద్, సర్పంచ్ ధ్వాలి, ఇల్లందు మార్కెట్ డైరెక్టర్ గబ్రునాయక్ కొట్టయ్య తదితరులు పాల్గొన్నారు

ముచ్చర్లలో "వికసిత్ ప్రణాళిక" గ్రామసభ

– అభివృద్ధి పనులపై విస్తృత చర్చ



కామేపల్లి,అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్): గ్రామ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పంచాయతీల స్థాయిలో ప్రణాళికలు రూపొందించు కోవాలని ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన 'వికసిత్ ప్రణాళిక' గ్రామసభను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన పలు కీలక అభివృద్ధి పనులతో పాటు ఉపాధి హామీ పథకంలోని ఏబీజీ రామ్‌జీ పనుల పురోగతి,నూతన ప్రతిపాదనలపై గ్రామ సభలో ప్రజలతో ముమ్మరంగా చర్చించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలని, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ గ్రామసభలో ఏపీడీపీ, ఏపీవో , గ్రామ పంచాయతీ కార్యదర్శి పి. అనురాధ,ఉప సర్పంచ్,ఫీల్డ్ అసిస్టెంట్,హెల్త్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతంగా కొనసాగించారని వారు తెలిపారు

ప్రధాని నరేంద్ర మోడీ 25 ఏళ్ల బిజెపి పాలనకు గుర్తుగా కార్యకర్తలు రక్తదాన శిబిరం

కామేపల్లి,అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 ఏళ్ల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా ఇల్లందు నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన రక్తదాన శిబిరం ఘనంగా విజయవంతమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధానిగా సీఎం 25 ఏళు రికార్డు స్థాయిలో నిరంతర సేవలందిస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత మోదీకే దక్కుతుందన్నారు. 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' నినాదంతో భారత్‌ను విశ్వగురువుగా నిలిపారని కొనియాడారు.పార్టీ పిలుపుతో దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, రక్తదాన శిబిరాన్ని దిగ్విజయం చేసిన నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మావురూరి మాధవ్,ఓబీసీ మోర్చా నేత దోమల మహేశ్వర్,గిరిజన మోర్చా నాయకులు భూక్యా శ్రీనివాస్, బాలకృష్ణ నాయక్, మిరియాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





అనారోగ్య బాధితులకు బిఆర్ఎస్ నేతల పరామర్శ?

– మూడ్ కృష్ణ ప్రసాద్



కామేపల్లి,అక్టోబర్ 2 (భద్రాద్రిన్యూస్): మండల పరిధిలోని పండితాపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కొమ్మినేని పుల్లమ్మను బిఆర్ఎస్ నాయకులు, కొండాయిగూడెం సొసైటీ డైరెక్టర్ బొమ్మగాని సైదులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, పార్టీ తరపున ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మూధు కృష్ణప్రసాద్, ఎలమద్ది అప్పారావు, ఆదూరి ప్రసాద్, అంబడపూడి వెంకన్న, ధర్మసోత్ కిషన్, ధరావత్ నాగేశ్వరరావు, పసుమర్తి సత్యాలు, ఐతనబోయిన వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ లో చేరిన రామకిష్టపురం బిఆర్ఎస్ 20 కుటుంబాలు

– తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు రాంరెడ్డి గోపాల్ రెడ్డి సమక్షంలో



కామేపల్లి,అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్): కామేపల్లి మండల పరిధిలోని రామకృష్ణాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో పాత లింగాల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ ఉ రైతు సంక్షేమ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సమక్షంలో కామేపల్లి,ఆర్కే పురం గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ?బిఆర్ఎస్ పార్టీ కామేపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అజ్మీర కుమార్, మాజీ వార్డు సభ్యురాలు అజ్మీర ఉమాదేవి,అజ్మీర కృష్ణ,ఆర్కే పురం గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ అజ్మీర నగేష్, అజ్మీర రవిలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి గింజల నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలన రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై అనేకమంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ?కొత్తగా చేరిన వారందరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలి.అని రాబోయే పట్టభద్రుల వరంగల్ నల్లగొండ ఖమ్మం ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి స్వర్వత్తం రెడ్డి కి గెలిపించి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కానుకగా ఇవ్వాలని వారు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేలా ప్రతీ ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎంపిటిసి రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ సభ్యుడు భాహుసింగ్ రామకృష్ణాపురం సర్పంచ్ అజ్మీర ద్వాలి చిన్న,మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, సర్పంచ్ భూక్య బలరాం నాయక్, కామేపల్లి, రామకృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సీతారాములు, సూధనపు కోటయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు అజ్మీర శివ,ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి రవి, పాలకవర్గ సభ్యులు ఏనుటి శ్రీను,ఉప సర్పంచ్ మల్లెల వసంతరావు, పొన్నెకల్లు గ్రామ శాఖ,అధ్యక్షులు వల్లభనేని అశోక్, సురేష్,పర్ష తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- జర్నలిస్టులకు న్యాయం డిమాండ్లను పరిష్కరించాలి
- మండల కేంద్రం లో గాంధీ విగ్రహం వినతి పత్రం అందజేత జర్నలిస్టుల నిరసన



కామేపల్లి,అక్టోబర్2 (భద్రాద్రి న్యూస్): జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కార్యవర్గ సభ్యులు, కామేపల్లి మండల జర్నలిస్టుల సంఘం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలుముల రమేష్, ప్రధాన కార్యదర్శి షేక్ ఇబ్రహీం,గౌరవ సలహాదారులు కోటగిరి రాము, సీనియర్ జర్నలిస్ట్ గుండ్ల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్,ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (టీయుడబ్ల్యూజే – ఐజేయు) జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు,ఇండ్లు నిర్మాణం కొరకు నిధులు హెల్త్ కార్డులు,ఇతర సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన కామేపల్లి లో శుక్రవారం జర్నలిస్టులు శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు వినతి పత్రాన్ని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టులకు నేటికీ ఇళ్ల స్థలాలు,ఇండ్లు కు నిధులు. హెల్త్ కార్డులు అందించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వాలు కూడా ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీలు ఇచ్చినా నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు కేటాయించి,పక్కా ఇల్లు.ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని కోరారు.అనారోగ్య సమయంలో జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక భారం పడకుండా ఆరోగ్య కార్డుల ద్వారా వైద్య భరోసా కల్పించాలని పేర్కొన్నారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,ఆరోగ్య కార్డులు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో జర్నలిస్టులు, సీనియర్ జర్నలిస్టులు,ప్రెస్ క్లబ్ సభ్యులు రాయల భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు..

గాంధీజీ ఆశయాల సాధనకు గ్రామ ప్రజల స్వరాజ్యమే మార్గం దర్శకాలు

- మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి సోమలాల్,
- వెలుగు ఏపీఎం వెంకట్రామారావు



కామేపల్లి,అక్టోబర్ 2 (భద్రాద్రిన్యూస్):-
మహాత్మా గాంధీజీ ఆశయ సాధనకు గ్రామ ప్రజా స్వరాజ్యమే నిజమైన మార్గమని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) సోమలాల్ సెర్ప్ సహాయ పరిపాలనా అధికారి వెలుగు(ఏపీఎం) ఎం. వెంకట్రామారావు పిలుపునిచ్చారు. జాతిపిత గాంధీజీ జయంతి సందర్భంగా కామేపల్లి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కే. ఉషశ్రీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ?గాంధీజీ కేవలం రాజకీయ స్వాతంత్ర్యానికే పరిమితం కాకుండా, ప్రతి గ్రామం స్వయం సమృద్ధి పాలన సాధించేలా "గ్రామ స్వరాజ్యం" సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని పేర్కొన్నారు. గ్రామసభలను బలోపేతం చేయడం,స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో స్థానిక సమస్యలను పరిష్కరించుకోవడం మహిళా సాధికారత ద్వారానే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని స్పష్టం చేశారు. పారిశుధ్యం, పరిశుభ్రమైన తాగునీరు,విద్య, ఆరోగ్యం,ఉపాధి కల్పనలకు ప్రాధాన్యమిస్తూ "నా గ్రామం -- నా బాధ్యత" అనే భావనతో ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కార్యదర్శి సరోజిని,కోశాధికారి శ్రావణి,సమాజ సమన్వయకర్తలు (సీసీలు) చైతన్య, పుష్ప,సుభద్ర, నాగమణి,ఉపేంద్ర, కౌసల్య,వంశీ తదితరులు పాల్గొన్నారు.

ముచ్చర్ల నుండి ఏన్కూర్ ప్రధాన రహదారికి తక్షణమే మరమ్మతులు చేయాలి

– వినుత ప్రదర్శనగా నడి రోడ్డుపై సిపిఎం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



కామేపల్లి,అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్) :



మండలంలోని ముచ్చర్ల నుండి ఏన్కూర్ ప్రధాన రహదారి కి వెంటనే మరమ్మతులు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం వినూత్నం గా నడి రోడ్డుపై గాంధీ జయంతి వేడుకలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.గాంధీ చిత్రపటానికి యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కుందూరు వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ పార్టీ నేతలు కార్యకర్తలు రోడ్డుపై శ్రమ దానం చేసి గుంతలు పూడ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ సిఐటీయూ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను లు మాట్లాడుతూ దేశంలో మహాత్మా గాంధీ కోరుకున్నది ఇది కాదని గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి అయితే పట్టణ ప్రాంతాలు అభివృద్ధి అవుతాయని ప్రజలు అభివృద్ధి బాటలో పయనిస్తారని మహాత్ముడు కోరుకున్నారని తెలిపారు. గత ఆరు సంవత్సరాల నుండి ఈ ప్రధాన రహదారి కి మరమ్మతులు చేయాలని కోరుతూ తమ పార్టీ ఆధ్వర్యంలో అనేక నిరసన కార్యక్రమాలు చేస్తూ సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేదని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరుని తీసేసి రాంజీ పేరును ముందుకు తీసుకొచ్చి కార్మికుల నడ్డి విరిచే ప్రయత్నాలు చేస్తుందని వారు ఆరోపించారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సకినాల శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య, సిపిఎం సిపిఎం నాయకులు మేడ నాగేశ్వరావు సిఐటియు మండల నాయకులు కొత్తపల్లి ఉపేందర్, రాయల వీరభద్రం ,వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
Bhadradrinews Telugu Daily
Follow :
@bhadradrinews
శనివారం
3 । అక్టోబర్ । 2026
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్
- సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాటం
: జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు





ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 2 (భద్రాద్రిన్యూస్):
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఆందోళనలో భాగంగా టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం జెడ్పీ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద, జెడ్పిలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి పాత కలెక్టరేట్ మీదుగా జెడ్పి లోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మహాత్మ గాంధీ విగ్రహానికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మైస పాపారావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యలు, డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాటాలకు కార్యాచరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలని, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని త్వరలో కలెక్టరేట్ ఎదుట జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులతో ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభలో యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ నలజాల వెంకటరావు, జిల్లా మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల భూపాల్, పసునూరి మహేందర్, జిల్లా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, జిల్లా యూనియన్ కోశాధికారి నాగండ్ల శివానంద, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, నంచర్ల జనార్ధన చారి, కోశాధికారి ఏలూరు వేణుగోపాలరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం, కార్యదర్శి శీలం శ్రీనివాస్, కోశాధికారి పిన్ని సత్యనారాయణ, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులు కమటం శ్రీనివాస్ తదితరులు జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కరించాలని కోరారు. అనంతరం ఖమ్మం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ను కలిసి రాష్ట్ర పతి ద్రౌపది ముర్ముకు పంపించాలని డిమాండ్లు, సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మొయినుద్దీన్, పసుపులేటి సత్యనారాయణ, వేగినాటి మాధవరావు, మేడి రమేష్, గోసుల నాగేశ్వరరావు, ఈనాడు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, లాల సాహెబ్, శేషి రెడ్డి, గమనిక రాజ్ కుమార్, పోటు శ్రీనివాస్, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, రజనీ కుమార్ రెడ్డి, నన్నక అప్పారావు, సాక్షి ఉపేందర్, రామారావు, మల్లికార్జున్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పలువురు జర్నలిస్టులు యూనియన్ లో చేరిక.. : ఈ సందర్భంగా చింతకాని మండలానికి చెందిన పలువురు జర్నలిస్టులు క్రాంతి సారధ్యంలో యూనియన్ లో చేరగా వారికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైస పాపారావు కండువాలు కప్పి స్వాగతించారు. ఒక్కొక్కరిని పరిచయం చేసుకుని అభినందించారు.

ప్రజా సమస్యలే లక్ష్యంగా పనిచేయాలి

- ఆర్టీఐ కార్యదర్శి పొన్నెకంటి సంజీవ్ రాజు ఆధ్వర్యంలో
జర్నలిస్టు అష్టల్ పఠాన్ పుట్టినరోజు వేడుకలు





కొత్తగూడెం అర్బన్ , అక్టోబర్ 2 (భద్రాద్రిన్యూస్): ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సామాన్యుల గొంతుకగా నిలుస్తున్న జర్నలిస్ట్ అష్టల్ పఠాన్ జన్మదిన వేడుకలను ఆర్టీఐ కార్యదర్శి పొన్నెకంటి సంజీవ్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తోటిపాత్రికేయుల సమక్షంలో కేక్ కట్ చేసి అష్టల్ పఠాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంజీవ్ రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలను సమాజం దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం తనదైన శైలిలో అష్టల్ పఠాన్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. అష్టల్ పఠాన్ మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను నిరంతరం అక్షర రూపంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి న్యూస్ ఎడిటర్ చెంగపొంగు సైదులు, ఆంధ్రప్రభ పాత్రికేయులు సుధాకర్, నాగరాజు, రవి, విజయక్రాంతి నర్సింహారావు, తెలంగాణ వాణి మధు, మాజీ కౌన్సిలర్ అంబుల వేణు, ఆర్టీఐ ప్రతినిధులు, జర్నలిస్టులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని అష్టల్ పఠాన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.

గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం

- సత్యం, అహింస, నైతిక విలువలతో
వ్యాపార రంగం ముందుకు సాగాలి
- ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఘనంగా
గాంధీ జయంతి వేడుకలు



ఖమ్మం, అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్):
మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయ భవనంలో గాంధీజీ విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సోమ నరసింహారావు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి, ధర్మం వంటి విలువలను ఆయుధాలుగా మలుచుకుని ప్రజలను ఏకం చేశారని గుర్తు చేశారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాధాన్యమైనవని పేర్కొన్నారు. వ్యాపార, వాణిజ్య రంగానికి చెందిన ప్రతి ఒక్కరూ నిజాయితీ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని వ్యాపారుల సంక్షేమంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను కూడా కొనసాగిస్తామని తెలిపారు. దేశం కోసం మహాత్మా గాంధీ చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఛాంబర్ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఛాంబర్ ఉపాధ్యక్షులు బత్తిని నరసింహారావు, సహాయ కార్యదర్శి బాదే రమేష్, కోశాధికారి తల్లాడ రమేష్, సెంట్రల్ ఈసీ సభ్యులు మాటేటి కిరణ్ కుమార్, రాయపూడి రవికుమార్, వంగవీటి హరీష్, సుకాసి శేషగిరిరావు, పోట్ల రామనాదం, జనరల్ కార్యవర్గ సభ్యులు జుట్టుకొండ చైతన్య, కందిబండ నరసింహారావు, దిగుమతి శాఖ అధ్యక్షులు వడ్డె వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ మోటార్స్ శాఖ అధ్యక్షులు మడిశెట్టి కృష్ణమోహన్ తదితర ఛాంబర్ సభ్యులు, వ్యాపారులు పాల్గొన్నారు.

సేవకు చిరునామాగా ఇల్లందు వాసవి క్లబ్



ఇల్లందు టౌన్,అక్టోబర్ 2(భద్రాద్రిన్యూస్):- వాసవి క్లబ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లందు వాసవి క్లబ్, వనిత క్రౌన్ ఆధ్వర్యంలో గత 34 సంవత్సరాలుగా క్లబ్‌కు అధ్యక్షులుగా సేవలందించిన పూర్వ అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. ఇల్లందు వాసవి క్లబ్ గత 34 సంవత్సరాలుగా నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్‌లో మూడవ స్థానంలో నిలిచిన క్లబ్‌గా ప్రత్యేక గుర్తింపు పొందిందని కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఫౌండర్ గౌరీశెట్టి పురుషోత్తం గారు మాట్లాడుతూ, ఇల్లందు వాసవి క్లబ్ టీం అద్భుతంగా పనిచేస్తోందని, వినూత్నమైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంటోందని అభినందించారు. భవిష్యత్తులో ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే పర్మినెంట్ ప్రాజెక్టులను కూడా చేపట్టేలా ఆలోచించాలని సూచించారు.జోన్ చైర్మన్, 2025 వాసవి క్లబ్ అధ్యక్షులు బోనగిరి రవి కిరణ్ మాట్లాడుతూ, ప్రస్తుత సంవత్సరం వాసవి క్లబ్ అధ్యక్షులు కటకం సత్యేంద్ర కుమార్, వనిత క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య ఆధ్వర్యంలో రెండు క్లబ్‌లు అద్భుతంగా పనిచేస్తున్నాయని అన్నారు. ఈ ఏడాది కూడా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ స్థాయిలో మంచి గుర్తింపు పొందేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఉమెన్స్ డే, జెమినీ టీవీ షో "భామలే సత్యభామలే", అలాగే ఇల్లందు చరిత్రలోనే ప్రత్యేకంగా నిలిచిపోయేలా నిర్వహించిన వాసవి మాత జయంతి వేడుకలు ప్రజల ప్రశంసలు అందుకున్నాయని పేర్కొన్నారు. వాసవి మాత జయంతి సందర్భంగా నిర్వహించిన కుంకుమ పూజ, కన్యకా పూజ, విద్యుత్ దీపాలంకరణ, మేళతాళాలు, బాణసంచా వంటి కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయని, ముఖ్యంగా ఇల్లందులోని ఆర్యవైశ్య కుటుంబాల సభ్యులు చిన్నపిల్లల మాదిరిగా అమ్మవారి ముందు ఆనందంగా నృత్యాలు చేసిన దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని రవి కిరణ్ తెలిపారు. ఇంతటి ఘనమైన కార్యక్రమాన్ని నిర్వహించి ఇల్లందు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచేలా చేసిన ప్రస్తుత టీంను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ అధ్యక్షులు మాట్లాడుతూ, "వాసవి క్లబ్‌కు మేము ఎప్పుడూ వెన్నంటే ఉంటాం. ప్రస్తుత టీం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం. ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు సాగుతూ ప్రజలకు సేవ చేయాలి" అని ఆకాంక్షించారు.

-సేవలో మరో కొత్త ఆలోచన వాసవి క్లబ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లి"ఒక కొత్త ఆలోచన"లికు పూర్వ అధ్యక్షులు వెంటనే స్పందించి మరోసారి తమ సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. ఇల్లందులో జనసందోహం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రజలకు ఉపయోగపడేలా 15 సిమెంట్ బల్లాలు ఒకేసారి ఏర్పాటు చేస్తే బాగుంటుందని జోన్ చైర్మన్ బోనగిరి రవి కిరణ్ సూచించారు. ఈ ఆలోచనకు పూర్వ అధ్యక్షులు అక్కడికక్కడే స్పందించారు.
రాచర్ల వెంకటేశ్వర్లు గారు -- 3 బల్లాలు
పుల్లూరు సతీష్ గారు -- 2 బల్లాలు
గౌరీశెట్టి పురుషోత్తం గారు -- 1 బల్లా
ఏర్పాటుకు ముందుకు వచ్చి తమ సేవా సహకారాన్ని ప్రకటించారు. ఈ సిమెంట్ బల్లాలపై దాత పేరు, ఎవరి జ్ఞాపకార్థం ఇస్తున్నారో వారి పేరు, వాసవి క్లబ్ పేరు ఉండేలా ఏర్పాటు చేసి, గ్రౌండ్లు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, ప్రజలకు అవసరమైన ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. "అప్పుడు కూడా సేవలో ముందున్నాం... ఇప్పుడు కూడా సేవలోనే ముందుంటాం" అంటూ పూర్వ అధ్యక్షులు ఇచ్చిన ఈ స్పందన వాసవి క్లబ్ సేవా ప్రస్థానానికి మరో మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమం ప్రస్తుత వాసవి క్లబ్ అధ్యక్షులు కటకం సత్యేంద్ర కుమార్, వనిత క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య ఆధ్వర్యంలో, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి తీర్దాల నాగరాజు, వనిత క్రౌన్ కోశాధికారి సముద్రాల ఉషారాణి సహకారంతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ అధ్యక్షులు గౌరీశెట్టి పురుషోత్తం, చందా చంద్రశేఖర్, రాచర్ల వెంకటేశ్వర్లు, జొన్నల ఉపేంద్రనాథ్ గుప్తా, గౌరీశెట్టి కృష్ణ, దొడ్డా రాజు, పుల్లూరు సతీష్, బోనగిరి రవి కిరణ్ తదితరులను ఘనంగా సన్మానించారు.

ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు

- కోయచలక--రఘునాథపాలెం రహదారిపై
పోలీస్, ఆర్అండ్‌బీ అధికారుల పరిశీలన



ఖమ్మం ప్రతినిధి , అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్):
రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామ శివారులోని కోయచలక--రఘునాథపాలెం రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాద స్థలాన్ని పోలీస్, ఆర్అండ్‌బీ అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఖమ్మం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్, ఆర్అండ్‌బీ అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించారు. రహదారి నిర్మాణం, మలుపులు, ప్రమాదకర ప్రాంతాలు, వాహనాల రాకపోకలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన రోడ్డు భద్రతా చర్యలను తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు, రోడ్ మార్కింగ్స్, లైటింగ్ వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారి భద్రతకు సంబంధించిన సమస్యలను సమన్వయంతో పరిష్కరిస్తూ, వాహనదారులకు ప్రమాద రహిత ప్రయాణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

గాంధీ--శాస్త్రి జయంతి సందర్భంగా ఘన నివాళులు

- ఇల్లందులో ఘనంగా నిర్వహించిన వాసవి క్లబ్, వనిత క్రౌన్



ఇల్లందు ,అక్టోబర్ 2 (భద్రాద్రిన్యూస్) : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని వాసవి క్లబ్, వనిత క్రౌన్ ఇల్లందు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబజార్ గాంధీ చౌక్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వాసవి క్లబ్ అధ్యక్షులు కటకం సత్యేంద్ర కుమార్, వనిత క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య, ప్రధాన కార్యదర్శి తీర్దాల నాగరాజు, కోశాధికారి సముద్రాల ఉషారాణి ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఫౌండర్ గౌరీశెట్టి పురుషోత్తం తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వనిత క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య, ఆర్య వైశ్య ప్రముఖ వైద్యురాలు పసుమర్తి సాయి చరిష్మా మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట కొబ్బరికాయ కొట్టి, పూలతో నివాళులు అర్పించారు. తదుపరి మెయిన్ రోడ్ నాదీ నగర్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు గౌరీశెట్టి కృష్ణ, ఆర్య వైశ్య పెద్దలు సంక సత్య నాగేంద్ర శ్యామ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ నాయకులు మాట్లాడుతూ సత్యం, ధర్మం, అహింస మార్గంలో దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీ, "జై జవాన్--జై కిసాన్" నినాదంతో దేశ సేవకు స్ఫూర్తినిచ్చిన లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. దేశం కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఆఫీసర్స్ అర్పవల్లి రాధాకృష్ణ, పుల్లూరు సతీష్, జొన్నల ఉపేందర్ నాథ్ గుప్తా, యెలుగురి మధుబాబు, జోన్ చైర్మన్ బోనగిరి రవి కిరణ్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు గౌరీశెట్టి పురుషోత్తం, చందా చంద్రశేఖర్, గౌరీశెట్టి కృష్ణ, దొడ్డా రాజు, వాసవి క్లబ్ సభ్యులు, ఇల్లందు ఆర్య వైశ్య ప్రముఖులు తాటిపల్లి సుబ్బారావు, సంక సత్య నాగేంద్ర శ్యామ్, యామసాని నవీన్, గ్రందె సురేష్, రామిడి శంకర్, చారుగుండ్ల రాజేశ్వరరావు, దివ్వెల నాగేశ్వరావు, కురువెల్లి రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.అలాగే చిన్నారులు బోనగిరి సంహిత్, కటకం స్ఫూర్తి, మోహిత్, రోహన్స్, సముద్రాల షణ్ముఖి, త్రినాద్ తదితరులు పాల్గొని దేశభక్తిని చాటారు.

ఎమ్మెల్యే అండతో కొమ్మినేపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం

- గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- గ్రామసభలో మాజీ జెడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్
మేకల మల్లిబాబు యాదవ్





కామేపల్లి, అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్): గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో కొమ్మినేపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మాజీ జెడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు అన్నారు. శుక్రవారం కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.. జిల్లాలోనే అధిక ఆదాయ వనరులు ఉన్న గ్రామపంచాయతీల్లో కొమ్మినేపల్లి ఒకటని అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగి దాదాపు పది నెలలు గడుస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన పలు హామీలు ఇంకా నెరవేరకపోవడం, గ్రామ సమస్యలు పరిష్కారానికి నోచుకోక పోవడం విచారకరమన్నారు. గ్రామంలో పది పడకల ఆసుపత్రి భవనం, పశువైద్యశాల నిర్మాణం, రోడ్లపై నీరు నిల్వకుండా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, దళితుల శ్మశానవాటికకు ప్రత్యేక ఫెన్సింగ్, చెత్త డంపింగ్ యార్డు కోసం స్థలం కొనుగోలు చేసి బయోకంపోస్టు తయారీ, గ్రంథాలయానికి నూతన భవనం ఏర్పాటు వంటి హామీలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పదవీ విరమణ చేసిన పంచాయతీ సిబ్బంది స్థానంలో అవసరమైన కొత్త సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. ఇకనైనా గ్రామ అభివృద్ధిపై పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో మాట్లాడి పూర్తి సహాయ సహకారాలు అందించేలా కృషి చేస్తానని, ఈ విషయంలో తాను కూడా బాధ్యత తీసుకుంటానని మల్లిబాబు యాదవ్ హామీ ఇచ్చారు.

గాంధీజీకి ఘన నివాళులు : అంతకుముందు కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లిబాబు యాదవ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, తోటకూరి శివయ్య, గబ్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో 'సర్' కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతం చేసినందుకు బీఎల్ఓలు శంకర్, సొందుబి అరుణ, పారిశుద్ధ్య సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శంకర్, మాజీ సర్పంచ్ మూడు కృష్ణ ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఉప్పుగండ్ల వీరభద్రరావు, తోటకూరి భద్రయ్య, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు, శీలం పుల్లయ్య, దండగల దేవేంద్ర, దొడ్ల పరమేష్, బొమ్మగాని శ్రీను, దేరంగుల తిరపయ్య, తురక బిక్షం, దిండిగల శబరి, జన్నారపు లింగయ్య తదితరులతో పాటు గ్రామ ప్రజలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దు.. తడి, పొడి చెత్తను వేరు చేయాలి
- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: కలివేరు సర్పంచ్ తెల్లం లక్ష్మణ్

చర్ల, అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కలివేరు గ్రామ సర్పంచ్ తెల్లం లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం చర్ల మండలంలోని కలివేరు గ్రామంలో ఐటీసీ--ఎంఎస్‌కే (బంగారు భవిష్యత్) వారి సహకారంతో మైరాడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో పారిశుధ్యాన్ని కాపాడేందుకు ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ ఇళ్ల చుట్టుపక్కల పరిసరాలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం కేవలం ప్రభుత్వ అధికారుల బాధ్యత కాదని, ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా భావించాలని అన్నారు.

మొక్కలు నాటితేనే పర్యావరణ పరిరక్షణ

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ సూచించారు. చెట్ల పెంపకం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడటంతో పాటు వర్షపాతం మెరుగుపడే అవకాశం ఉంటుందని, తద్వారా వ్యవసాయానికి అనుకూల పరిస్థితులు ఏర్పడి పంటల దిగుబడులు పెరుగుతాయని ప్రజలకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడటం అంటే భవిష్యత్ తరాల జీవనానికి భద్రత కల్పించడమేనని పేర్కొన్నారు.

తడి, పొడి చెత్తను వేరు చేయాలి

గ్రామ సెక్రటరీ ఇర్పా శ్రీరామ్‌మూర్తి మాట్లాడుతూ తడి, పొడి చెత్తను ఇంటి వద్దనే వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల



పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని, ప్లాస్టిక్ వ్యర్థాలను విచ్చలవిడిగా పడేయకుండా ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. పరిశుభ్రమైన గ్రామం కోసం ప్రజలు అధికారులకు సహకరించడంతో పాటు స్వచ్ఛతను నిత్య జీవితంలో భాగంగా మార్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మైరాడ సోషల్ మొబిలైజర్లు వి. నవీన్, వి. నాగేశ్వరరావుతో పాటు గ్రామ ప్రజలు టి. బాలకృష్ణ, పీరి నరసింహారావు, ఎన్. బాలకృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐజేయూ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు వినతి

- అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అందించాలి

పాలేరు, అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్): జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా కమిటీ పిలుపు మేరకు ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాయుడుపేట సర్కిల్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.పాలకవర్గాల నిర్లక్ష్య వైఖరి, అణచివేత ధోరణితో పాటు జర్నలిస్టుల సంక్షేమ పథకాల అమలులో చూపుతున్న వివక్షను నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలను అందించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ నాయకులు, ఖమ్మం రూరల్ విలేకరులు



నర్సింగ్ రంగారావు (ఆంధ్రప్రభ), బంక అశోక్ (ప్రజాపక్షం), రెబ్బగొండ్ల గోపి (విశాలాంధ్ర) తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్
- సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాటం
: జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు

ఖమ్మం , అక్టోబర్ 02(భద్రాద్రి న్యూస్):
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఆందోళనలో భాగంగా టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం జెడ్పీ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద, జెడ్పిలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి పాత కలెక్టరేట్ మీదుగా జెడ్పి లోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మహాత్మ గాంధీ విగ్రహానికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మైస పాపారావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యలు, డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా



అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాటాలకు కార్యాచరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలని, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని త్వరలో కలెక్టరేట్ ఎదుట జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులతో ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభలో యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ నలజాల వెంకటరావు, జిల్లా మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల భూపాల్, పసునూరి మహేందర్, జిల్లా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, జిల్లా యూనియన్ కోశాధికారి నాగండ్ల శివానంద, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, నంచర్ల జనార్ధన చారి, కోశాధికారి ఏలూరు వేణుగోపాలరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం,



కార్యదర్శి శీలం శ్రీనివాస్, కోశాధికారి పిన్ని సత్యనారాయణ, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులు కమటం శ్రీనివాస్ తదితరులు జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కరించాలని కోరారు. అనంతరం ఖమ్మం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ను కలిసి రాష్ట్ర పతి ద్రౌపది ముర్ముకు పంపించాలని డిమాండ్లు, సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మొయినుద్దీన్, పసుపులేటి సత్యనారాయణ, వేగినాటి మాధవరావు, మేడి రమేష్, గోసుల నాగేశ్వరరావు, ఈనాడు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, లాల సాహెబ్, శేషి రెడ్డి, గమనిక రాజ్ కుమార్, పోటు శ్రీనివాస్, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, రజనీ కుమార్ రెడ్డి, నన్నక అప్పారావు, సాక్షి ఉపేందర్, రామారావు, మల్లికార్జున్, ప్రజాపక్షం ప్రసాద్, వినాయక రావు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండలో ఘనంగా భూదానం: ఆలయాలకు రెండెకరాల వ్యవసాయ భూమి విరాళం



కోదాడ,అక్టోబర్ 02(భద్రాద్రి న్యూస్): సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఒక గొప్ప దాతృత్వ కార్యక్రమం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఎరగాని గాంధీ పుట్టినరోజును పురస్కరించుకుని, ఆయన జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆలయాలకు భారీ భూదానాన్ని ప్రకటించారు. ఎరగాని గాంధీ చివరి కోరిక మేరకు, ఆయన కుమారుడు మరియు కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న యారగని రామయ్య ఈ ఉదార నిర్ణయాన్ని తీసుకున్నారు. గుడిబండ గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయమునకు ఒక ఎకరం, అలాగే కొత్త గుడిబండ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయమునకు ఒక ఎకరం చొప్పున మొత్తం రెండెకరాల వ్యవసాయ భూమిని విరాళంగా (భూదానం) అందజేశారు.
ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమికి సంబంధించిన పత్రాలను అందజేయడం జరిగింది. గుడిబండ గ్రామ ప్రజల తరపున దాత యారగని రామయ్యకు, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. భగవంతుడు ఆ కుటుంబానికి ఎల్లవేళలా ఆశీస్సులు అందించాలని గ్రామస్తులు కోరుకున్నారు.

నిరుపేద గిరిజనుల ఇళ్లకు విద్యుత్ కట్!

-దుగినేపల్లి ఎస్టీ కాలనీ పరిధిలో ఈ ఘటన!
-నివాసితులంతా నిరుపేద గిరిజన కుటుంబాలే!
-నోటీసు ఇవ్వకుండానే సరఫరా నిలిపివేత..
-అంధకారం లో చిన్నారులు, వృద్ధులు
-ఉన్నోడికి ఒక రూలు.. లేనోడికి మరో రూలా?

పినపాక, అక్టోబర్ 02(భద్రాద్రి న్యూస్): మండలంలోని దిగినేపల్లి ఎస్టీ కాలనీ పరిధిలో గిరిజనుల నివాస గృహాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం వివాదాస్పదంగా మారింది. ఎటువంటి ముందస్తు సమాచారం, నోటీసు ఇవ్వకుండానే విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంపై గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దిగినేపల్లి ఎస్టీ కాలనీ పరిధిలో సుమారు 42 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించారు. గత రెండేళ్లుగా వాటిలో 38 స్థానిక గిరిజన కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అయితే ఇప్పటివరకు ఆయా ఇళ్లకు అధికారికంగా ఇంటి నంబర్లు కూడా మంజూరు కాలేదని వారు చెబుతున్నారు. నివాసితులంతా నిరుపేద గిరిజన కుటుంబాలే.ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో చిన్నారులు, వృద్ధులతో నివసిస్తున్న కుటుంబాలు అంధకారంలో ఇబ్బందులు పడుతున్నాయి. విద్యుత్ మీటర్లకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే కనీసం 15 రోజుల గడువు ఇచ్చి, నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుని ఉంటే బాగుండేదని



గిరిజనులు పేర్కొంటున్నారు.తక్షణమే విద్యుత్ పునరుద్ధరించాలిఇప్పటికైనా సంబంధిత మండల విద్యుత్ శాఖ అధికారులు స్పందించి గిరిజనులు నివసిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని వారు కోరుతున్నారు. అలాగే గిరిజనులు రెండేళ్లుగా నివసిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అధికారికంగా వారికి కేటాయించి, ఇంటి నంబర్లు మంజూరు చేయాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును విజ్ఞప్తి చేస్తున్నారు.

టిఎన్జిఓఎస్ కార్యాలయంలో ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



కోదాడ, అక్టోబర్ 02 (భద్రాద్రి న్యూస్): జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను శుక్రవారం కోదాడ టిఎన్జిఓఎస్ యూనిట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాల ద్వారా దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, అలాగే లాల్ బహదూర్ శాస్త్రి దేశ సేవ, నిజాయితీ, నిరాడంబరత, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని కొనియాడారు. దేశ అభివృద్ధి కోసం వారు చూపిన మార్గదర్శకత్వం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఓఎస్ కోదాడ యూనిట్ అధ్యక్షులు జి చిరంజీవి, సెక్రటరీ పొలంపల్లి వెంకట్ నాగేష్, ట్రెజరర్ మట్టపల్లి మహేష్, వైస్ ప్రెసిడెంట్ గంటెపొంగు విక్రమ్, ఉపాధ్యక్షురాలు రమాదేవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం స్రవంతి, వార్డెన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సిహెచ్ పద్మ, మహేశ్వరి, ఏఈవో, టిఎన్జిఓఎస్ హుజూర్‌నగర్ మాజీ అధ్యక్షులు అశోక్, చైతన్య, బాలాజీ, కొండపల్లి క్రాంతి, పులి శ్రీనివాస్ తదితర టిఎన్జిఓఎస్ సీనియర్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను స్మరించుకుంటూ, వారి సేవలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు.

వైద్యుల టీమ్ వర్క్‌తో మూడు ప్రాణాలకు పునర్జన్మ...!

- అర్ధరాత్రి అత్యవసర తరలింపు.. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో విజయవంతమైన సిజేరియన్
- సకాలంలో స్పందించిన వైద్యులు, 108 సిబ్బంది
సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవి అభినందనలు

మణుగూరు, అక్టోబర్ 2(భద్రాద్రి న్యూస్): అర్ధరాత్రి వేళలో ఎదురైన అత్యవసర ప్రసవ పరిస్థితిలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, 108 సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి తల్లి, శిశువుల ప్రాణాలను కాపాడేందుకు చేసిన కృషి అభినందనీయమని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి పేర్కొన్నారు.
మణుగూరు మండలం పగడేరు గ్రామపంచాయతీ పరిధిలోని విప్పలగుంపు గ్రామానికి చెందిన బాడిషా భీమా, భర్త రమేష్ గర్భిణిగా మణుగూరు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో మొదటి శిశువు సాధారణ ప్రసవం ద్వారా జన్మించినట్లు తెలిపారు. అయితే రెండో శిశువు ప్రసవం విషయంలో పరిస్థితి క్లిష్టంగా మారడంతో వైద్యులు అప్రమత్తమయ్యారు. సమయం వృథా చేయకుండా మెరుగైన అత్యవసర వైద్య సేవల కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించాల్సిన అవసరాన్ని గుర్తించారు. రాత్రి సుమారు 12:30 గంటల సమయంలో మణుగూరు 100 పడకల ఆసుపత్రి నుంచి 108 అత్యవసర వాహనం ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి



గర్భిణిని తరలించారు. అర్ధరాత్రి సమయంలో అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని 108 సిబ్బంది వేగంగా స్పందించడంతో పాటు, భద్రాచలం వైద్య బృందం కూడా ముందస్తు సమన్వయంతో చికిత్సకు సిద్ధమైనట్లు కర్నే రవి తెలిపారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో వైద్య బృందం పరిస్థితిని పరిశీలించి అత్యవసరంగా సిజేరియన్ నిర్వహించినట్లు తెలిపారు. తద్వారా తల్లి, రెండో శిశువుకు అవసరమైన వైద్య చికిత్స అందించగలిగారని పేర్కొన్నారు. ఒకవైపు మొదటి శిశువు జననం, మరోవైపు రెండో శిశువు కోసం అత్యవసర వైద్య చర్యలు అవసరమైన సమయంలో వైద్యుల మధ్య జరిగిన సమన్వయం కీలకంగా మారిందని ఆయన అన్నారు. మణుగూరు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముడిగొండ రామకృష్ణ, ప్రవంతి సిస్టర్‌తో పాటు మణుగూరు, భద్రాచలం వైద్య సిబ్బంది తీసుకున్న సకాల నిర్ణయాలు అభినందనీయమని కర్నే రవి పేర్కొన్నారు. అత్యవసర



సమయంలో 108 సిబ్బంది అందించిన సేవలు కూడా ప్రత్యేకంగా ప్రశంసించదగ్గవని అన్నారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే గర్భిణులకు అత్యవసర సమయంలో 108 సేవలు ఎంతో కీలకంగా నిలుస్తున్నాయని తెలిపారు. "ఒక్క క్షణం ఆలస్యం జరిగినా పరిస్థితి మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉన్న సమయంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, 108 బృందం సమన్వయంతో స్పందించడం అభినందనీయం" అని కర్నే రవి అన్నారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో వైద్య సేవలు అందించే ప్రతి వైద్యుడు, నర్సు, అత్యవసర వాహన సిబ్బంది సేవలను సమాజం గుర్తించి గౌరవించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లేష్, మణుగూరు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ, ప్రవంతి సిస్టర్, 108 సిబ్బందికి సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైద్యుల సమన్వయం.. 108 సేవల వేగం.. సకాలంలో చికిత్స --- ఒక కుటుంబానికి ఆనందాన్ని అందించాయి.

ఘనంగా జవ్వాజి లక్ష్మినారాయణ 52వ జయంతి వేడుకలు



గుండాల, అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్): జవ్వాజి లక్ష్మినారాయణ 52వ జయంతి వేడుకలను కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబసభ్యులు, సన్నిహితులు, నాయకులు కార్యక్రమంలో పాల్గొని లక్ష్మినారాయణ సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి తుడుందెబ్బ సీనియర్ రాష్ట్ర నాయకులు ఊకె రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జవ్వాజి లక్ష్మినారాయణ సమాజం పట్ల కలిగిన నిబద్ధతను, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో జవ్వాజి జోషి, జవ్వాజి ప్రవీణ్ కుమార్, జవ్వాజి ప్రణయ్ కుమార్, బొబ్బిలి నగేష్, తిరుకొల్లూరు శ్రీధర్, వాగబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు. కుటుంబసభ్యులు, నాయకులు, సన్నిహితులు కలిసి జవ్వాజి లక్ష్మినారాయణకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాల్గొన్న వారికి కార్యక్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

టియుడబ్ల్యుజే ఐజేయు మండల అధ్యక్షుడిగా చాపలమడుగు..!!

జూలూరుపాడు/చండ్రుగొండ(భద్రాద్రి న్యూస్)ప్రతినిధి :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో స్థానిక ఏవిఆర్ ఫంక్షన్ హాలులో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో మండల నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా చాపలమడుగు నరసింహారావు, ఉపాధ్యక్షులు బాదావత్ హథీరాం, ప్రధాన కార్యదర్శి సంఘం నాగరాజు, సహాయ కార్యదర్శి ఎస్కే బుడెన్ పాషా, కోశాధికారిగా అన్నవరపు జశ్వంత్, ప్రచార కార్యదర్శి రత్నకుమార్, కమిటీ సభ్యులుగా కాసిమల్ల సురేష్, తంబర్ల నరసింహారావు, ఎస్కే సమీర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సిహెచ్ నరసింహారావు



మాట్లాడుతూ 70 సంవత్సరాల నుండి ఉన్నటువంటి టియుడబ్ల్యూజే ఐజేయు కమిటీలో మండల అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవడం చాలా గౌరవంగా ఉందని ఆయన అన్నారు అదేవిధంగా మండలంలో తమ యూనియన్ లో ఉన్న ప్రతి సభ్యులకి వృత్తిపరంగా ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తక్షణమే స్పందిస్తూ కమిటీ సభ్యుల పక్షాన న్యాయం ఉంటే ఎంత దూరమైనా పోరాటానికి సిద్ధంగా ఉంటానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. సీనియర్ జర్నలిస్ట్ మిత్రులు.



సీనియర్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కొలిపాక చంద్ర శేఖర్, మోదుగు ప్రభాకర్, మోదుగు ఆదాము, ఐజెయు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియాలో సభ్యులు తంబర్ల పుల్లారావు, బాపట్ల మురళి, ఆరెబోయిన కృష్ణ ప్రసాద్, బూరం రమేష్, కంచపోగు నరసింహారావు, మంద లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
Bhadradrinews Telugu Daily
Follow :
@bhadradrinews
శనివారం
3 । అక్టోబర్ । 2026
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

టియుడబ్ల్యూజే(ఐ జే యు) ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ముందు జర్నలిస్టులు శాంతియుత ప్రదర్శన

– అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, సంక్షేమ పథకాలను వెంటనే ప్రభుత్వం ఇవ్వాలి

వైరా, అక్టోబర్ 2,(భద్రాద్రి న్యూస్): వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ పాత బస్టాండ్ ఏరియ గాంధీ చౌక్ లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు వైరా నియోజకవర్గ జర్నలిస్టులు శాంతియుత ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ఖమ్మం జిల్లా నాయకులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా జర్నలిజాన్ని నమ్ముకొని పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం తో పాటు, హెల్త్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ జర్నలిస్టుల శాంతియుత ప్రదర్శన కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘ నాయకులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు చల్లా కృష్ణారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు పూర్ణ కంటి రామారావు, పలు





సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు ఏపూరి రాజారావు, జిల్లా నాయకులు ఎక్కిరాల శ్రీనివాసరావు, సూతగాని శ్రీకాంత్, పులి కృష్ణార్జున్ రావు, షేక్ అతావుల్లా, యూనియన్ బాధ్యులు గద్వాల రవీందర్, గొల్లమందల బాబు, నల్లమోతు శ్రీనివాసరావు, ఎస్. లక్ష్మణాచారి, ఆత్మకూరి శేషగిరి, వెంకట్, అక్కి శెట్టి రవితేజ, చింతల వసంతరావు, ఎస్. నాగేశ్వరరావు, కే.నాగరాజు, దినేష్, వెంకట్, ఆదోని ప్రభాకర్ రావు, మోదుగు వినోద్, మెరుగు కృష్ణ, మోదుగు గోవిందరావు, రాచర్ల నాగరాజు, జగదీష్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

మహాత్ముని సిద్ధాంతాలే ప్రజా ప్రభుత్వ లక్ష్యాలు

– గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది: తోటకూరి రాంబాబు

కారేపల్లి, భద్రాద్రి న్యూస్ రాములు :
మహాత్మా గాంధీ ఆశయాలు, సిద్ధాంతాలే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి మార్గదర్శకాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు అన్నారు. గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని తెలిపారు. సింగరేణి మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తోటకూరి రాంబాబు మాట్లాడుతూ.. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడమే గాంధీజీ ఆశయాలకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.
ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సురేందర్ మనియర్, సింగరేణి సర్పంచ్ మేదరి టోనీ, టౌన్ కాంగ్రెస్ నాయకుడు పొలాగని శ్రీనివాస్, మైనారిటీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాజుద్దీన్, ఆత్మ డైరెక్టర్ రాజకుమార్, అదేర్ల రాములు, షఫీ, నాగులు, యాకుబ్ అలీ, సక్కు, సర్దార్, కిషోర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన సర్పంచ్ భానోత్ హీరోలాల్

- గ్రామసభలో పలు కార్యక్రమాలపై చర్చ.. వీధీబీజీ రామ్‌జీ పథకం పనులపై తీర్మానం



కారేపల్లి, భద్రాద్రి న్యూస్ రాములు : భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో గాంధీ జయంతి వేడుకలను సర్పంచ్ భానోత్ హీరోలాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం గాంధీజీ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ భానోత్ హీరోలాల్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధి హామీ పనులు తదితర పలు కార్యక్రమాలపై గ్రామసభలో చర్చించారు. ముఖ్యంగా వీధీబీజీ రామ్‌జీ పథకంలో భాగంగా గ్రామంలో చేపట్టాల్సిన పనులను గుర్తించి, వాటి ప్రాధాన్యతపై చర్చించి తీర్మానం చేశారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించి, ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని సర్పంచ్ భానోత్ హీరోలాల్ తెలిపారు. గ్రామసభలో ప్రజల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా గుడిపూడి తిరుమలరావు

- సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ విన్నపంతో కింటా బియ్యం వితరణ



కారేపల్లి, భద్రాద్రి న్యూస్ రాములు : మాదారం గ్రామపంచాయతీ పరిధిలో నిరుపేద కుటుంబానికి చెందిన మూడే లక్ష్మ అకాల మరణం చెందడంతో ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు కాంగ్రెస్ నేత గుడిపూడి తిరుమలరావు ముందుకు వచ్చారు. కుటుంబ పరిస్థితిని సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన గుడిపూడి తిరుమలరావు ఆదివారం నిర్వహించనున్న దశదిన కార్యక్రమాల కోసం కింటా బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు మన అనే భేదం లేకుండా తన వంతు సహాయం అందిస్తున్న గుడిపూడి తిరుమలరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ భవిష్యత్తులో మరెన్నో కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ధరావత్ వినోద్, జిల్లా కార్యదర్శి కిలారి అప్పారావు, మాదారం నాలుగో వార్డు ఇన్‌చార్జి కసాని లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు అజ్మీర రజిని, అజ్మీర బాలాజీ, అజ్మీర శారద, వంకుడోత్ భారతి, అజ్మీర మోతిలాల్, పోతనబోయిన రవి, బట్టు నరసయ్య, రమేష్, అజ్మీర సునీత, మూడు మురళి, బానోతు భాస్కర్, జయ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం కారేపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక

కారేపల్లి, భద్రాద్రి న్యూస్ రాములు :
తెలంగాణ గిరిజన సంఘం కారేపల్లి మండల మహాసభ కారేపల్లిలోని భాగం రామ నర్సయ్య భవన్‌లో అజ్మీర శోభన్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మందితో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా గాదేపాడు సర్పంచ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు భూక్యా రంజిత్ నాయక్, అధ్యక్షులుగా ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర శోభన్ నాయక్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా రామచంద్ర నాయక్, భూక్యా తోప్య నాయక్, ఉపాధ్యక్షులుగా భూక్యా రాంబాబు, ధరావత్ వినోద్ కుమార్, వాంకుడోత్ దశ్‌సింగ్ నాయక్, సహాయ కార్యదర్శులుగా కేలోత్ రవి నాయక్, మాలోత్ బాలు నాయక్, భూక్యా రమేష్, ధరావత్ రవికుమార్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా బానోతు శ్రీను, బాలు తదితరులు ఎన్నికయ్యారు. మహాసభలో గిరిజనుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. గిరిజన తండాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి సొంత పంచాయతీ భవనాలు నిర్మించాలని, కారేపల్లి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, మానిచారం లేదా చీమలపాడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు హక్కు పత్రాలు మంజూరు చేయడంతో పాటు పోడు రైతులకు విద్యుత్, బోర్లు కల్పించాలని, ఖమ్మంలో గిరిజన సమగ్ర అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, గిరిజన పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని తీర్మానించారు. మహాసభ ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని భూక్యా వీరభద్రం కోరారు.



బానోతు మనీషా లక్ష్మి పుట్టినరోజు వేడుకలు ఘనంగా



కారేపల్లి, భద్రాద్రి న్యూస్ రా ములు : సింగరేణి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు మనీషా లక్ష్మి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డొంకెన రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి మనీషా లక్ష్మికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అజ్మీర రవి, తాత వెంకన్న, మాజీ దిశా కమిటీ సభ్యుడు లకావత్ లక్ష్మణ్, సోమందుల నాగరాజు, జరపల అచ్చు, బానోత్ మోహన్, తెలగర్ల రామారావు, జడల కళ్యాణ్, జుంకీలాల్, పాలిక వీరస్వామి, బర్మావత్ కోటి, మూతి కోటేశ్వరరావు, పిల్లలమర్రి వెంకటేష్, భగవాన్‌లాల్, హరీష్, మునేందర్, రాజు, ఉపేందర్, వినోద్, మధు, శ్రీకాంత్, ప్రసాద్, రమేష్, సత్యనారాయణ, పూర్ణ, ఎస్. రవీందర్‌రెడ్డి, శివరాత్రి బాబు, పొడుగు హరీష్, రాజేష్, గంగారబోయిన మురళి, తొగర రమేష్, పొక్కిలి యుగేందర్, పోతు రాములు, వినీత్, ఉపేందర్, మదన్‌లాల్ తదితరులు, అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమక్షంలో ఘనంగా గాంధీ, జయంతి వేడుకలు

కోదాడ, అక్టోబర్ 02(భద్రాద్రి న్యూస్): జాతిపిత మహాత్మా గాంధీ, జయంతి వేడుకను శుక్రవారం గుడిబండ గ్రామం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాల ద్వారా దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, దేశ సేవ, నిజాయితీ, నిరాడంబరత, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని కొనియాడారు. దేశ అభివృద్ధి కోసం వారు చూపిన మార్గదర్శకత్వం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూమాటి నాగిరెడ్డి,పి ఏ సి ఎస్ చైర్మన్ ఒ శ్రీనివాస్ రెడ్డి, రిటైర్డ్ ఎస్సై పులి వెంకటేశ్వర్లు, కుక్కడపు నాగరాజు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, ఆశయాలను స్మరించుకుంటూ, వారి సేవలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు.



ప్రమాదానికి గురైన కార్మికులకు ఆర్థిక సాయం..!!

జూలూరుపాడు/చండ్రుగొండ(భద్రాద్రి న్యూస్)ప్రతినిధి : భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) జూలూరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో ప్రమాదాలకు గురైన కార్మికులకు ఆర్థిక సహాయం అందజేశారు. జూలూరుపాడు మండలంలో భవన నిర్మాణ కార్మికుల ఇటీవల కాలంలో పనిచేస్తుండగా ప్రమాదాలకు గురైన కార్మికులకు శుక్రవారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు ఈసం సమ్మయ్య, కాశీ మల్ల కిరణ్. బోర చిరంజీవికి అందజేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గుడిమెట్ల సీతయ్య. బల్గూరి నరసింహారావు షేక్ కరిముల్లా, చింతపట్ల కృష్ణ వేముల నరసింహారావు, మోట పోతుల కృష్ణ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని . భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

కోదాడలో 62వ లియాఫి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– లియాఫి భవన్‌లో జెండా ఆవిష్కరించిన అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి

కోదాడ, అక్టోబర్ 2(భద్రాద్రి న్యూస్): లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లియాఫీ 62వ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకుని శుక్రవారం కోదాడ బాలాజీ నగర్‌లోని లియాఫి భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లియాఫి అధ్యక్షుడు కంజుల మోహన్ రెడ్డి సంఘ ప్రతినిధులు ఏజెంట్ల తో కలిసి లియాఫి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎల్ఐసీ ఏజెంట్ల హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి లియాఫి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వట్టికూటి మల్లేష్, కోశాధికారి పసుపులేటి చిన వీరయ్య, ఆల్ ఇండియా లియాఫి పొలిటికల్ అఫైర్స్ కమిటీ మెంబర్ కొప్పోజు సూర్యనారాయణ, సౌత్ సెంట్రల్ జోన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాడసాని రమణారెడ్డి, గౌరవ అధ్యక్షుడు పోతుగంటి వెంకటాద్రి, సికింద్రాబాద్ డివిజన్ నాయకులు అలిశాల యాదగిరి, సంద్యాల రామిరెడ్డి, పెద్ది శేషగిరిరావు, గోలి నాగరాజు, బొడ్డ మదన్ మోహన్ రావు, తెప్పని గురుమూర్తి, పోలంపల్లి వెంకటేశ్వర్లు, గుంటి శ్రీనివాస్, షేక్ అహ్మద్ అలీ తూమాటి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి

గుండాల అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్) :
గుండాల మండల కేంద్రంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలు, గుండాల ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గుండాల ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మానాల శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి మానాల ఉపేందర్ కోశాధికారి తవిడిశెట్టి రాంబాబు ,గౌరీశెట్టి సత్యనారాయణ, గౌరిశెట్టి ప్రభాకర్, తాటిపల్లి సత్యం,శ్రీరంగం శ్రీనివాస్ ,భరత్ గ్రామస్తులు ఇల్లందుల నరసింహులు,గడ్డం వీరన్న ,గడ్డం లాలయ్య ,కె.వెంకటేశ్వర్లు వార్డ్ మెంబర్ గాయత్రి, హోసిని తదితరులు పాల్గొన్నారు



అహింసా వాది జాతిపిత మహాత్మా గాంధీ

- అహింస మార్గం లో దేశాన్ని సన్మార్గంలో నడిపిన వాడు జాతిపిత- వనమా విశ్వేశ్వరరావు



వైరా, అక్టోబర్ 2,(భద్రాద్రి న్యూస్) : వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ పాత బస్టాండ్ ఏరియా గాంధీ చౌక్ లో శుక్రవారం మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలు వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, వక్తలు మాట్లాడుతూ భారతీయుల్లో స్వేచ్ఛ స్ఫూర్తిని రగిలించిన జాతిపిత మహాత్మా గాంధీ అని ప్రపంచానికే శాంతి సందేశం అందించిన మహనీయుడు, అహింసావాది, మహాత్మా గాంధీజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాసరావు, జిల్లా క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ పెనుగొండ ఉపేందర్‌రావు, జిల్లా డయాబెటిస్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, లైన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కొల్లా రాంబాబు, కోదుమూరు రవి, గజ్జల కృష్ణమూర్తి, మిట్టపల్లి సత్యం బాబు, వెంకటేశ్వరరావు, మిట్టపల్లి నాగేశ్వరరావు, గోల్డ్ నూకల ప్రసాద్ రావు, వదినేపల్లి చక్రవర్తి, తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నిరుపేద కుటుంబానికి అండగా గుడిపూడి తిరుమలరావు

- సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ విన్నపంతో కింటా బియ్యం వితరణ

కారేపల్లి, భద్రాద్రి న్యూస్ రాములు : మాదారం గ్రామపంచాయతీ పరిధిలో నిరుపేద కుటుంబానికి చెందిన మూడే లక్ష్మ అకాల మరణం చెందడంతో ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు కాంగ్రెస్ నేత గుడిపూడి తిరుమలరావు ముందుకు వచ్చారు. కుటుంబ పరిస్థితిని సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన గుడిపూడి తిరుమలరావు ఆదివారం నిర్వహించనున్న దశదిన కార్యక్రమాల కోసం కింటా బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు మన అనే భేదం లేకుండా తన వంతు సహాయం అందిస్తున్న గుడిపూడి తిరుమలరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ భవిష్యత్తులో మరెన్నో కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ధరావత్ వినోద్, జిల్లా కార్యదర్శి కిలారి అప్పారావు, మాదారం నాలుగో వార్డు ఇన్‌చార్జి కసాని లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు అజ్మీర రజిని, అజ్మీర బాలాజీ, అజ్మీర శారద, వంకుడోత్ భారతి, అజ్మీర మోతిలాల్, పోతనబోయిన రవి, బట్టు నరసయ్య, రమేష్, అజ్మీర సునీత, మూడు మురళి, బానోతు భాస్కర్, జయ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ యువకుడు కృష్ణను అక్కున చేర్చుకున్న వైరా ఎస్సై పుష్పాలరామారావు

- మానవసేవే మాధవ సేవ
- ఎస్సై పుష్పాల రామారావు





వైరా, అక్టోబర్ 2, (భద్రాద్రి న్యూస్) :
ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ యువకుడు కృష్ణ గత ఏడాదిన్నర క్రితం మార్చి నెల 2025 వ సంవత్సరంలో పనిలో ఉండగా మందు పాత్ర పేలి తీవ్రమైన గాయాలతో ఆస్పత్రికి తీసుకుపోగా కాలును పూర్తిగా డాక్టర్లు తీసివేయడం జరిగింది. ఇలా జరగటం ద్వారా నిరుపేద ఆదివాసి గిరిజనులు కావడం వలన బతుకుతెరువుకి చాలా ఇబ్బందిగా ఉండటం వలన, తను బతకడానికి, కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉండి ఆపరేషన్ చేయించుకోవడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ఈ విషయం ఆ నోట ఈ నోట వైరా ఎస్సై పుష్పాల రామారావు దృష్టికి వెళ్లగా అతను వెంటనే మానవతా దృక్పథంతో స్పందించి ఆదివాసి యువకుడు కృష్ణకు కృత్రిమ కాలు అమర్చడం జరిగింది. అతను అడవిలో వెదురు బొంగులు సేకరించి తడికలు, బుట్టలు అల్లుకొని అమ్ముకొని జీవనము కొనసాగించి అప్పటివరకు తన కాళ్లపై తాను నడిచిన బొగ్గుల కృష్ణ.. ఆ రోజు నుంచి ఇతరుల సహాయం కోసం ఎదురుచూడాల్సి వచ్చింది అటవీ వెదురు బొంగుల సేకరణ కోసం గ్రామస్తులతో పాటు కర్రెగుట్ట అటవీ ప్రాంతానికి వెళ్లాడు. గతంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతరపై (xఱుణ)అనుకోకుండా అడుగు వేయడంతో జరిగిన పేలుడులో తీవ్రంగా గాయపడ్డాడు.వైద్యులు అతనికుడి కాలును తొలగించారు.అప్పటి నుంచి కృష్ణ జీవితం నాలుగు గోడల మధ్యే మిగిలిపోయింది.ఒకప్పుడు అడవికి వెళ్లి కుటుంబానికి ఆసరాగా నిలిచిన యువకుడు.. ఇప్పుడు ఇంటి గడప దాటాలన్నా ఇతరుల సహాయం అవసరమయ్యే పరిస్థితి. ప్లాస్టిక్ కుర్చీ సాయంతో ఇల్లు కదలలేని, నిలబడలేని స్థితి.రోజువారీ పనులు చేసుకోవడం కూడా కష్టమైంది. కుటుంబం ఆర్థికంగా అత్యంత వెనుకబడినది కావడంతో గుడిసెలో భార్య ముగ్గురు పిల్లలతో పోషణ భారముగా మారింది.కృత్రిమ కాలు ఏర్పాటు చేయించుకోవాలన్న కోరిక ఉన్నా.. అది వారికి అందని కలగానే మిగిలిపోయింది.ఒక సమాచారం.. ఒక చొరవ.. ఒక కొత్త ఆశకృష్ణ పరిస్థితి గురించి తెలుసుకున్న వెంకటాపురం మండలానికి చెందిన కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఈ విషయాన్ని వైరా పట్టణ ఎస్ఐ పుష్పాల రామారావు దృష్టికి తీసుకువచ్చారు. కృష్ణ కష్టాలను విన్న రామారావు..“కాలును కోల్పోయాడు.. కానీ అతని జీవితంపై ఆశను కోల్పోకూడదు” అనే భావనతో అతనికి అండగా నిలిచేందుకు ముందుకొచ్చారు. కృష్ణకు కృత్రిమ కాలు ఏర్పాటు చేయించే ప్రయత్నంలో విజయవాడకు చెందిన స్వచ్ఛంద సేవకుడు, రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగి శ్రీనివాసరావును సంప్రదించారు. మానవత్వంతో స్పందించిన శ్రీనివాసరావు ఆర్థిక సహకారం అందించేందుకు ముందుకొచ్చారు.
కృత్రిమ కాలుతో మళ్లీ కొత్త అడుగు : శ్రీనివాసరావు సహకారంతో ఈవాల్యూషన్ ప్రోస్థెటిక్ లింబ్ సంస్థ ద్వారా జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన కృత్రిమ కాలును సుమారు 60 వేలు వ్యయముతో కృష్ణకు ఈరోజు కాలు కొలతలతో విజయవాడ లో అమర్చారు కృత్రిమ కాలు అమర్చిన తర్వాత కృష్ణ ముఖంలో కనిపించిన చిరునవ్వు.. ఏడాది కాలంగా అతను అనుభవించిన బాధకు సమాధానంలా కనిపించింది. నిన్నటి వరకు కన్నీళ్లతో నిండిన కళ్లలో.. ఇప్పుడు భవిష్యత్తుపై ఆశ కనిపించింది. ఇకపై నెమ్మదిగా నడక సాధన చేసి తన పనులు తానే చేసుకోవాలని, కుటుంబానికి అండగా నిలవాలని కృష్ణ కోరుకుంటున్నాడు.ఈ సందర్భంగా తనకు అండగా నిలిచి కృత్రిమ కాలు అమర్చేందుకు చొరవ చూపిన వైరా పట్టణ ఎస్ ఐ పుష్పాల రామారావు ను కృష్ణ కుటుంబ సభ్యులు ఈరోజు పోలీస్ స్టేషన్ కు వచ్చి కలిసి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిదంగా తనకు అండగా ఉండి ములుగు వెంకటాపురం నుండి విజయవాడ కు రవాణా సదుపాయము ఏర్పాటు చేసిన కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రాజు,వాలంటీర్స్ స్వరూప, ఇమ్మడి పద్మ లకు , ఆర్థిక సహకారం అందించిన శ్రీనివాసరావుకు కృష్ణ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆదివాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు ఉద్యోగం కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాదని.. ఆపదలో ఉన్న మనిషి కన్నీటిని తుడవడంలోనూ మానవత్వం ఉందని ఈ సేవా కార్యక్రమం చాటిచెప్పింది. ఒక పేలుడు అతని కాలును దూరం చేసింది.. కానీ కొందరి మానవత్వం అతని జీవితంలో మళ్లీ ఆశను నింపింది. కన్నీళ్లతో మొదలైన కృష్ణ కథ.. ఇప్పుడు చిరునవ్వుతో కొత్త అడుగు వేస్తోంది.

బహుజన రాజ్యాధికారమే లక్ష్యం.. కదలాలి!

– కాన్షిరాం 20వ వర్ధంతి సందర్భంగా ‘ఛలో వరంగల్’కు పిలుపు.. చర్లలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ





చర్ల, అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్): బహుజనుల రాజకీయ చైతన్యానికి బాటలు వేసిన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకుడు మాన్యవర్ కాన్షిరాం 20వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 9న నిర్వహించనున్న ‘ఛలో వరంగల్’ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఎస్పీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చర్ల మండల కేంద్రంలో సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు యాసం సిద్దార్థ్ పూలే మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బహుజన రాజ్యాధికార సాధన లక్ష్యంతో కాన్షిరాం తన జీవితాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల రాజకీయ చైతన్యానికి అంకితం చేశారని తెలిపారు. బహుజనులకు ప్రత్యేక రాజకీయ వేదికగా బీఎస్పీని నిర్మించి, “ఓట్లు మావి.. సీట్లు మీవా?” అంటూ రాజకీయ ప్రాతినిధ్యంపై ప్రశ్నించారని పేర్కొన్నారు. ఏళ్లుగా కేవలం ఓటర్లుగా మిగిలిన బహుజనులు తమ ఓటు విలువను గుర్తించి, అదే ఓటుతో చట్టసభల్లో తమ ప్రాతినిధ్యాన్ని సాధించాలనే రాజకీయ చైతన్యాన్ని కాన్షిరాం తీసుకొచ్చారని అన్నారు. ఓటు హక్కు ప్రభుత్వాలను ఎన్నుకోవడానికే పరిమితం కాకుండా.. అధికారంలో తమ వాటాను సాధించేందుకు కూడా ఉపయోగపడాలని ఆయన చూపిన రాజకీయ మార్గాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కాన్షిరాం 20వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 9న వరంగల్, హైదరాబాద్‌లో బహిరంగ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి విద్యావంతులు, మేధావులు, విద్యార్థులు, యువత, అణగారిన వర్గాలు, పేద ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. “బహుజనుల ఓటు.. బహుజనుల రాజకీయ అధికారానికి బలంగా మారాలి. చట్టసభల్లో బహుజనుల ప్రాతినిధ్యం పెరగాలి” అనే లక్ష్యంతో రాజకీయ చైతన్య ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు చెన్నం మోహన్‌రావు, జిల్లా ఈసీ మెంబర్ వీసంపల్లి నర్సింహారావు, చర్ల మండల అధ్యక్షుడు పాయల మోహన్‌రావు, ధ్రువ నర్సింహా, ఉప సర్పంచ్ సోయం మంగతాయి తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం లాల్ బహదూర్ శాస్త్రి

– జై జవాన్.. జై కిసాన్’ నినాదంతో దేశానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు..
శాస్త్రి ఆశయాలు నేటి తరానికి ఆదర్శం



చర్ల, అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్): నీతి, నిజాయితీ, నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి అని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జవ్వాది నరేంద్రబాబు అన్నారు. వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలోని శబరి బాలికా విద్యార్థి నిలయంలో శుక్రవారం లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవ్వాది నరేంద్రబాబు మాట్లాడుతూ.. 1904 అక్టోబర్ 2న ఉత్తరప్రదేశ్‌లోని మొఘల్‌సరాయ్‌లో నిరుపేద కుటుంబంలో జన్మించిన లాల్ బహదూర్ శాస్త్రి, చిన్నతనంలోనే మహాత్మా గాంధీ పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ మరణానంతరం 1964లో దేశ రెండో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన శాస్త్రి, తన స్వల్ప పదవీకాలంలోనే దేశ చరిత్రపై చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. 1965లో పాకిస్తాన్‌తో యుద్ధ సమయంలో సరిహద్దుల్లో సైనికులు దేశ రక్షణ కోసం పోరాడుతుండగా, దేశ ఆహార భద్రతకు రైతులు వెన్నుదన్నుగా నిలవాలనే సందేశంతో ‘జై జవాన్.. జై కిసాన్’ నినాదాన్ని ఇచ్చి ప్రజల్లో స్ఫూర్తిని నింపారని గుర్తుచేశారు. రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేయడం ఆయన నిబద్ధత, నిజాయితీకి నిదర్శనమన్నారు. దేశంలో హరిత విప్లవం, శ్వేత విప్లవానికి పునాది పడేలా శాస్త్రి కీలక చర్యలు చేపట్టారని తెలిపారు. ప్రధానమంత్రి పదవిలో ఉన్నప్పటికీ వ్యక్తిగత జీవితంలో అత్యంత నిరాడంబరంగా జీవించిన శాస్త్రి, సొంత కారు కొనుగోలుకు సైతం బ్యాంకు రుణం తీసుకున్నారని గుర్తుచేశారు. ప్రజా జీవితంలో ఆయన పాటించిన విలువలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. 1966 జనవరి 11న తాష్కెంట్ ఒప్పందం అనంతరం శాస్త్రి మృతి చెందడం దేశ చరిత్రలో విషాద ఘటనగా మిగిలిపోయిందన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, కొమరం భీం విద్యార్థి నిలయం కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్‌బాబు, శబరి బాలికా నిలయ కార్యదర్శి బండా స్వరూపరాణి, కమిటీ సభ్యులు పోలిన రమాదేవి, బుటారి సుజాత, నిలయ ప్రముఖులు వరలక్ష్మి, సంతోష్‌తో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

కెప్టెన్ బంజారా లో వ్యాధుల నివారణకు ప్రత్యేక దృష్టి

– గ్రామ సర్పంచ్ ఆరెం అచ్చమ్మ ముమ్మర చర్యలు చేపట్టారు
– ఘనంగా గాంధీ జయంతి వేడుకలు కొలహలంగా జరిపారు





కామేపల్లి,అక్టోబర్ 2(భద్రాద్రిన్యూస్):
పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందనిగ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని కామేపల్లి మండలం కెప్టెన్ బంజారా గ్రామ సర్పంచ్ ఆరేం అచ్చమ్మ పిలుపునిచ్చారు. కెప్టెన్ బంజారా గ్రామంలో శుక్రవారం వర్షాకాల సీజనల్ వ్యాధుల నివారణ చర్యలతో పాటు మహాత్మా గాంధీ జయంతి వేడుకలను, నిర్వహించటంతో పాటు గ్రామ సభను అత్యంత వైభవంగా నిర్వహించారు.
దోమల నివారణకు ప్రత్యేక డ్రైవ్
గ్రామంలో మలేరియా,డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా గ్రామ సర్పంచ్ అచ్చమ్మ ప్రత్యేక నివారణ చర్యలు చేపట్టారు. వీధులన్నింటిలో డ్రైనేజీలను శుభ్రం చేయించి,పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులను పిచికారీ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని గ్రామస్తులకు సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బందితో కలిసి ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించారు.
ఘనంగా గాంధీ జయంతి -- గ్రామ సభ,నిర్వహించారు
అనంతరం నిర్వహించిన గ్రామ సభలో మహాత్మా గాంధీ చిత్రపటానికి గ్రామ సర్పంచ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, గ్రామ స్వరాజ్య మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. “మహాత్ముని ఆశయ సాధనకు కట్టుబడి, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ఐక్యంగా ముందుకు సాగుదాం” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ సిబ్బంది గ్రామస్తులు విశేషంగా పాల్గొన్నారు. సర్పంచ్ అచ్చమ్మ చేపడుతున్న అభివృద్ధి,ప్రజల ఆరోగ్య పరిరక్షణ చర్యలపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

గాంధీ జయంతి వేడుకల్లో సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్

– గాదెపాడులో ఉపాధి హామీ పనులపై గ్రామసభ



సింగరేణి, అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్ రాములు): సింగరేణి మండలం గాదెపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలతో పాటు గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్, సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులపై గ్రామసభలో చర్చించారు. సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా 365 రకాల పనులు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు. రైతులు, గ్రామ ప్రజలు ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, పంట కాలువలు, వ్యవసాయ భూముల చదును తదితర పనులకు నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జాబ్‌కార్డులు లేని అర్హులైన కుటుంబాలు కొత్తగా దరఖాస్తు చేసుకుంటే నిబంధనల మేరకు మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి పారదర్శకంగా అమలు చేస్తామని, గ్రామసభలో ప్రజలు ఇచ్చే సూచనలకు ప్రాధాన్యం ఇస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కల్పన, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి కుమార్, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైరాలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

- గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గ్రంధి ప్రవీణ్ కుమార్‌లి





వైరా, అక్టోబర్ 2, (భద్రాద్రి న్యూస్) :
ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్‌లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్ల గంగారావు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇన్చార్జి గ్రంధి ప్రవీణ్ కుమార్ మిట్టపల్లి రాఘవరావు వైరా నియోజకవర్గ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జ్ ఆత్మకూరి శేషగిరిరావు మిట్టపల్లి నాగేశ్వరరావు (నాగి), సిద్ధంశెట్టి సీతారాములు, పెనుగొండ ఉపేంద్రరావు, పెనుగొండ రామారావు, రంగా జనార్ధన్ ,మిట్టపల్లి శ్రీనివాసరావు, అనుమోలు భాస్కరరావు, ప్రభాకర్ రావు మైలవరం శ్రీనివాసరావు అనుమోలు ప్రభాకర్ రావు రాయల నాగేశ్వరరావు మిట్టపల్లి శివ, తాడికొండ రాము మైలవరపు శ్రీనివాసరావు బండారు కృష్ణారావు భువనగిరి సతీష్ ,కొనతం రాజారావు కేసా నాగరాజు, మిట్టపల్లి వినోద్ రాయల్ జనార్ధన్ మురిసెట్టి జనార్ధన్ సాంబశివరావు, కేసా నాగేశ్వరరావు. తెల్లాకుల శ్రీనివాసరావు , వేముల రత్నాకర్ , తిరుపతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా వీబీ--జీ రాంజీ గ్రామసభ

– ఉసిరికాయలపల్లి సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు ఆధ్వర్యంలో నిర్వహణ



ఉసిరికాయలపల్లి, భద్రాద్రి న్యూస్ రాములు :
గాంధీ జయంతిని పురస్కరించుకుని ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో వీబీ--జీ రాంజీ (VB--G RAM G) గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలతో పాటు గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనుల ప్రణాళిక, ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలపై గ్రామసభలో చర్చించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు గ్రామసభ వేదికగా ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు, ఉపసర్పంచ్ పొడుగు విజయ, పంచాయతీ కార్యదర్శి నిరంజన్, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, వీబీ--జీ రాంజీ ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

వి బి జి రాంజీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

– సర్పంచ్ జరుపల కిషన్.



గుండాల: అక్టోబర్ 2- భద్రాద్రి న్యూస్ :
గుండాల మండల పరిధిలోని కాచనపల్లిలో జరిగిన గ్రామసభ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ జరుపులకిషన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో గల రైతులు మరియు కూలీలు వి బి జి రామ్ జి పథకం ద్వారా మంజూరు అయిన పనులను రైతులు,కూలీలు సద్వినియోగం చేసుకొని వారి ఆదాయాన్ని పెంచుకోవాలని.రైతులకు అవసరమైన పనులను దరఖాస్తు చేసుకోవాలని అదేవిధంగా భూగర్భ జలాలను పెంచే విధంగా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఈ పథకం ద్వారా పనులు చేయాలి అనుకునే కూలీలు కూలీ కోసం దరఖాస్తు చేసుకోవాలని వి బి జి రామ్ జి పథకం కార్డులు లేనటువంటి కూలీలు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు ఈ పథకం ద్వారా నీటి కుంటలు, నీటి కాలువలు వ్యవసాయ భూములలో నీటి నిల్వలకు ఉపయోగపడే పనులు చేపట్టవచ్చని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఉమాదేవి,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ధరావత్ కిషన్, వార్డు మెంబర్ పూణేం లక్ష్మి, చైల్డ్ వెల్ఫేర్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు జరుపుల నీలిమ, పోలబోయిన వెంకటమ్మ,మంజుల.ఆశా వర్కర్లు శిరోమణి, పంచాయతీ కారో బార్ మంద పురి సంపత్, మల్టీపర్పస్ వర్కర్లు ఎరుకల సురేష్, రాపోలు కృష్ణ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైటర్ బస్తీలో మహా అన్నప్రసాదం

– పులకించిన భక్తజనం
– రైల్వే కాలనీ వినాయకుడి సన్నిధిలో సందడి
– మాజీ కౌన్సిలర్ కోలాపూరి ధర్మరాజు ఆధ్వర్యంలో అన్న సంతర్పణ
– భారీగా తరలివచ్చిన డివిజన్ ప్రజలు



భద్రాద్రి కొత్తగూడెం(భద్రాద్రి న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ రైటర్ బస్తీ గొల్లగూడెం రైల్వే కాలనీ వద్ద వినాయకుడి సన్నిధిలో శుక్రవారం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా వినాయకుడి విగ్రహం వద్ద మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమం సీనియర్ మాజీ కౌన్సిలర్ కోలాపురి ధర్మరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఇటీవల వినాయక ఉత్సవాలు ఘనంగా ముగిసిన సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన అన్న ప్రసాదం కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీంతో వినాయకుడు సన్నిధి సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
Bhadradrinews Telugu Daily
Follow :
@bhadradrinews
శనివారం
3 । అక్టోబర్ । 2026
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

బాపూజీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

- గాంధీచౌక్‌లో మహాత్మా గాంధీజీ విగ్రహానికి వాసవి, వనిత క్లబ్ సభ్యుల ఘన నివాళి

- సత్యం, శాంతి, అహింసా మార్గాలను ఆచరించడమే గాంధీజీకి నిజమైన నివాళి

ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 2 (భద్రాద్రిన్యూస్):-
జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని వాసవి క్లబ్ ఖమ్మం, గాంధీచౌక్ వాసవి క్లబ్, వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లోని మహాత్మా గాంధీజీ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బాపూజీ చూపిన సత్యం, శాంతి, అహింస మార్గాలు ఎప్పటికీ అమూల్యమైనవని, ప్రతి ఒక్కరూ వాటిని తమ జీవితంలో ఆచరించాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరంలో ఆయుధాలు లేకుండా నైతిక బలంతో ప్రజలను ఏకం చేసి చరిత్రను మార్చిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవియన్ గోల్డెన్ స్టార్ కెసీజీఎఫ్ ఫాస్ట్ గవర్నర్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా రీజియన్ చైర్మన్ దాస శ్రీనివాసరావు, జోన్ చైర్మన్, మాజీ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు పాల్గొన్నారు. వాసవి క్లబ్ ఖమ్మం అధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వెచ్చా కృష్ణమోహన్, కోశాధికారి బూర్గుల యశ్వంత్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు కొదుమూరి మోహన్‌రావు, బూర్ల పుల్లారావు, బోనగిరి ఉమేష్, ఎర్రం రామకృష్ణ, కురువెల్ల గోపాలకృష్ణ, మాజీ కార్పొరేటర్ పాలడుగు పాపారావు తదితరులు పాల్గొన్నారు. గాంధీచౌక్ వాసవి



క్లబ్ అధ్యక్షురాలు బోనగిరి సురేఖ, కోశాధికారులు వేముల లత, ధనారపు లక్ష్మీ భవాని, సభ్యులు ధనారపు వాసవి, కర్లపాటి శ్రీదేవి, బోనగిరి రమేష్ పాల్గొన్నారు. వనిత క్లబ్ అధ్యక్షురాలు జవ్వాజీ సుకన్య, కోశాధికారి దొడ్డ రాధిక తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

- సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛతను ఆచరించాలని విద్యార్థులకు పిలుపు

- గాంధీజీ ఆశయాలను జీవితంలో పాటిస్తూ ఆదర్శ పౌరులుగా ఎదగాలి



ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 2 (భద్రాద్రిన్యూస్): జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని సర్వజ్ఞ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సర్వజ్ఞ విద్యాసంస్థల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, క్రమశిక్షణ, స్వచ్ఛత వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ గాంధీజీ సిద్ధాంతాలు నేటి తరానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. విద్యార్థులు సత్యం, అహింస మార్గంలో నడుస్తూ సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం చైర్మన్, డైరెక్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, మానవతా విలువలను పాటిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

- సత్యం, అహింస, శాంతి, నైతిక విలువలే మహాత్ముడి బోధనలు

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం ప్రతినిధి , అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్):
గాంధీ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, నైతిక విలువల మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో శాంతి, సామరస్యం నెలకొనేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పేర్కొన్నారు.
కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు కుమారస్వామి, విజయబాబు, ఏసీపీలు నర్సింహారావు, సాంబరాజు, ఆర్ఐ కామరాజు, ఇన్స్పెక్టర్ సర్వయ్య, ఏవో కళావతి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హేమనాథ్తో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.



సోషల్ మీడియా వైద్యం వైపు ఆకర్షించడం మానాలి

– జెవివి జిల్లా మహా సభలో ప్రముఖ వైద్యులు యలమంచిలి రవీంద్ర నాథ్

–జెవివి జిల్లా అధ్యక్షులుగా ఎస్ వి రమేష్,

ప్రధాన కార్యదర్శి గా అలవాల నాగేంద్రం

ఖమ్మం ప్రతినిధి , అక్టోబర్ 2 (భద్రాద్రిన్యూస్): సోషల్ మీడియా వైద్యం పట్ల ప్రజలు ఆకర్షించడం మానాలని ప్రముఖ వైద్యులు యలమంచిలి రవీంద్ర నాథ్ పేర్కొన్నారు. ఖమ్మం లోని మంచికంటి మీటింగ్ హాల్ లో శుక్రవారం జరిగిన జన విజ్ఞాన వేదిక ఖమ్మం జిల్లా ఆరో మహాసభలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా వైద్యం నేడు కార్పొరేట్ శక్తుల్లోకి వెళ్లిపోతొందని, దాని వలన పేదప్రజలు మెరుగైన వైద్య సేవలకు దూరం అవుతున్నారనీ అన్నారు. నేడు చాలా మంది ప్రజలు అటు ప్రభుత్వ వైద్యం, ఇటు ప్రైవేటు వైద్యం కాకుండా సోషల్ మీడియా వైద్యానికి ఎక్కువ ఆకర్షితులవుతున్నారన్నారు. సోషల్ మీడియా వైద్యం అశాస్త్రీయమైందని , అవాస్తమైనవని , ప్రజలు అటువైపు ఆకర్షించకుండా ఎటువంటి రోగమైనా వైద్యులను కలవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యం వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. అనంతరం జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.
జెవివి జిల్లా కమిటీ ఎన్నిక: జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులుగా ఎస్వీ రమేష్, ప్రధాన కార్యదర్శి గా అలవాల నాగేంద్రం, ఆర్థిక కార్యదర్శి గా వి.మోహన్ ఎన్నికయ్యారు. విద్య, వైద్యం, చెకుముకి, సాంస్కృతిక, సోషల్ మీడియా రంగాలకు సబ్ కమిటీలను ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి వర్గంతో పాటు, జిల్లా కమిటీ నీ ఎన్నుకున్నారు...

నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత

- ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య



ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 2 (భద్రాద్రిన్యూస్):
ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు అందరుఖమ్మ సహకరించాలని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎన్జీపిఏటి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య కోరారు. మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భముగా కృషిభవన్ లో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన బిఐఇడి చదువుతున్న విద్యార్థి రామడుగు నరేందర్ కు ఇరవైవేల రూపాయలు చెక్కు జ్ఞాపికను సీనియర్ పెన్షనర్ రామానుజ స్వామి, ట్రస్ట్ సభ్యులు పరిశ లక్ష్మీరాజ్యంతో కలసి ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య అందజేశారు.
కార్యక్రమం లో ఎన్జిపిఏటి జిల్లా నాయకులు రాయలరవికుమార్,గుర్రాల శ్రీనివాసరావు,కనపర్తి వెంకటేశ్వర్లు, కొలికొండ శరత్ బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు,కనపర్తి నాగప్రసాద్, పివీరభద్రరావు, యండిరహిముద్దీన్, వి.శివకుమార్, దేవప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించండి.. ప్రయోగించండి.. ఆవిష్కరించండి

- విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందించాలి

- హార్వెస్ట్ 'యంగ్ ఇన్నోవేటర్స్' వేడుకల్లో డీఆర్‌డీఓ మాజీ చైర్మన్ డా. జి. సతీష్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి , అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్):
హార్వెస్ట్ విద్యాసంస్థల రజతోత్సవ వేడుకల్లో భాగంగా 'యంగ్ ఇన్నోవేటర్స్ -- ఎ వరల్డ్ ఆఫ్ సైన్స్' కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భారత అంతరిక్ష శాస్త్రవేత్త, డీఆర్‌డీఓ మాజీ చైర్మన్, జాతీయ భద్రతా మండలి సభ్యుడు డా. జి. సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ) ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. వందిత్ పాముురు, క్వెస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డా. కె. నాగమణి, సునోసాల్ సీఈఓ హిమాంశు, హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి తదితరులు హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా డా. జి. సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రశ్నించడం, ప్రయోగాలు చేయడం, కొత్త ఆలోచనలకు రూపకల్పన





చేయడం ద్వారా భవిష్యత్తులో గొప్ప ఆవిష్కర్తలుగా ఎదగగలరని అన్నారు. విద్యతో పాటు కళలు, సృజనాత్మకతకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థుల సమగ్ర వికాసానికి కృషి చేయాలని సూచించారు. డా. వందిత్ పాముురు మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా నూతన ఆలోచనలు, పరిశోధనాత్మక దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సృజనాత్మకతతో అనుసంధానించినప్పుడే నూతన ఆవిష్కరణలకు మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు.
ప్రతిభకు పట్టం
హార్వెస్ట్ విద్యాసంస్థల విద్యార్థులకు వ్యాసరచన, హోమ్ ఎకనామిక్స్, లీఫ్ ఆర్ట్, క్విజ్, డ్రాయింగ్, స్లోగన్ మేకింగ్, వక్తృత్వం, లఘుచిత్రం, హెల్తీ రెసిపీస్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారిని భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. పుస్తక జ్ఞానంతో పాటు ఆచరణాత్మక పరిజ్ఞానం, పరిశోధనాత్మక ఆలోచన, నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్మా గాంధీ సేవా ఆలోచనలకు అనుగుణంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డా. జి. సతీష్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి విద్యార్థులకు బహుమతులు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రత్యేక నృత్యరూపకం, సంగీత విభావరి ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, హార్వెస్ట్, టెండర్‌ఫ్రూట్స్, స్ప్రింగ్‌లోఫ్, సెడార్‌వ్యాలీ ప్రిన్సిపాళ్లు, అకడమిక్ ఇన్‌చార్జిలు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలే యువతకు మార్గదర్శకం

- ఖమ్మం గాంధీచౌక్‌లో బాపూజీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నేతల ఘన నివాళి

- అహింసా సిద్ధాంతాన్ని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 2 (భద్రాద్రిన్యూస్):-
జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు ఆధ్వర్యంలో ఖమ్మం గాంధీచౌక్‌లోని మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పసుమర్తి సీతా చంద్రరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ అహింసా సిద్ధాంతంతో స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించారని అన్నారు. గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా నేటి యువత క్రమశిక్షణతో ముందుకు సాగుతూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి గోళ్ల రాధాకృష్ణమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొదుమూరి జగన్నాథం, ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాయపూడి రవికుమార్, రాయపూడి జయరాం, బూర్ల పుల్లారావు, ఎడమకంటి రామారావు, బిక్కుమళ్ల ప్రదీప్ కుమార్, కొదుమూరి మోహన్‌రావు, ఎర్రం రామకృష్ణ, వెంపటి జగదీష్, దాస శ్రీనివాసరావు, కాజా వెంకటేశ్వరరావు, కురువెల్ల గోపాలకృష్ణమూర్తి, కొల్లా రామారావు, కొదుమూరి భద్రయ్య, రఘునాథపాలెం మండల అధ్యక్షులు మైలవరపు మల్లికార్జునరావు తదితర ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ టేబుల్ టెన్నిస్ బరిలో ఖమ్మం క్రీడాకారులు

- పంచకుల జాతీయ పోటీలకు సర్దార్ పటేల్ స్టేడియం నుంచి ముగ్గురు బాలికల ఎంపిక

- క్రీడాకారులను అభినందించిన జిల్లా క్రీడా అధికారి టి. సునీల్ కుమార్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 2 (భద్రాద్రిన్యూస్):-
హర్యానా రాష్ట్రంలోని పంచకులలో ఈ నెల 6వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం క్రీడాకారులు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన ముగ్గురు బాలికలను జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి టి. సునీల్ కుమార్ రెడ్డి అభినందించారు.
జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు:
అండర్-11 బాలికల విభాగం: బాలసాని హారికాలక్ష్మి
అండర్-13 బాలికల విభాగం: బాలసాని తన్మైశ్రీ
అండర్-17 బాలికల విభాగం: పరిటాల జ్వలిత
ఈ సందర్భంగా జిల్లా క్రీడా అధికారి టి. సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడలకు అవసరమైన సదుపాయాలు క్రమంగా మెరుగుపడుతున్నాయని తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమన్నారు. క్రీడల్లో రాణించాలంటే నిరంతర సాధన, పట్టుదల, క్రమశిక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. పంచకులలో జరిగే జాతీయ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.
టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్ మాట్లాడుతూ చిన్న వయసు నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకుని క్రమం తప్పకుండా సాధన చేయడం వల్లే క్రీడాకారులు ఈ స్థాయికి చేరుకున్నారని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.
అసోసియేషన్ జిల్లా కార్యదర్శి, ప్రధాన శిక్షకుడు సాంబమూర్తి మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిరోజూ చేస్తున్న కఠిన సాధన, ఆటపై ఉన్న అంకితభావమే ఈ విజయానికి కారణమని తెలిపారు. పంచకులలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో ఖమ్మం క్రీడాకారులు పతకాలు సాధించే సత్తా కలిగి ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుల తల్లిదండ్రులు,



టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు, స్టేడియం సిబ్బంది తదితరులు పాల్గొని జాతీయ పోటీలకు ఎంపికైన బాలికలను అభినందించారు.

ఎస్సీ బాలుర హాస్టల్ (బి), ఖమ్మంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు





ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 2 (భద్రాద్రి న్యూస్): జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ (బి), ఖమ్మంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పోషించిన కీలక పాత్రను, ఆయన అనుసరించిన సత్యం, అహింస, సత్యాగ్రహం, శాంతి సిద్ధాంతాలను విద్యార్థులకు వివరించారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ క్రమశిక్షణ, పరిశుభ్రత, సేవాభావం వంటి మంచి విలువలను జీవితంలో ఆచరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by CHENGAPONGUSAIDULU,and printed at KAKATI BABU PRINTERS H No.4-10.Telagarama varam,Laximidevipally, Kothagudem -507101,Dist .Bhadradri kothagudem, Telangana. And Published At HNo. DA-416,Babu camp,chunchupalli (M), Kothagudem-507101,Dist Bhadradri kothagudem, Telangana.Editor: CHENGAPONGU SAIDULU. RNI TELTEL 2023/90682Call No.6302329046